


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 91 | బుధవారం 01 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు



# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

### ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు



2లో

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

### 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



2లో

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు.

## ఉచిత బస్సుతో మహిళలకు మేలు



2లో

### పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు
### ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు.

# ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!



ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన ప్రచార

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

### తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం
### మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



2లో

పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం.

# జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు



### అభినందనలు తెలిపిన డిప్యూటి సీఎం పవన్

ఆంధప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని

# హార్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు



### ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్
### ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ. 18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు

# అన్నదాత ఆగమాగం

2లో



### గాలివానతో వాలిన వరి, మొక్కజొన్న..
### నేలరాలిన మామిడి
### తడిసిన పసుపు, పొద్దుతిరుగుడు పంటలు
### కన్నీటిపర్యంతమవుతున్న రైతులు
### పలుచోట్ల తీగలపై విరిగిపడ్డ చెట్ల కొమ్మలు
### విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం
### జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం
### నష్టంపై జిల్లాలవారీ ప్రాథమిక అంచనాలు

అకాలవర్షం యాసంగి పంటలను దెబ్బతీసి రైతులను ఆగమాగం చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గింజ గట్టిపడే దశలో నవనవలాడుతున్న వరిపంట వాలిపోయింది. కంకుల దశకొచ్చి నిటారుగా ఉన్న మొక్కజొన్న పంట కూడా గాలివాన ఉధృతికి నేలపై తివాచీ పరిచినట్లుగా ఒడిగిపోయింది. టెంకదశలో ఉన్న మామిడి రాలిపోవడంతో భారీ మొత్తంతో తోటలను కొనుకున్న రైతులైతే లబోదిబోమంటున్నారు. విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. చెట్లు, కొమ్మలు విరిగి తీగలపై పడ్డాయి. ఫలితంగా అనేకచోట్ల విద్యుత్తు

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

### నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
### మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



2లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసివి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి

# తెలుగు గుండెల్లో వెలుగురేఖ పాపన్న

వరంగల్ జిల్లా జనగామకు దగ్గర్లో ఉన్న ఓ ఊరు నుంచి గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్న. 1687 నుంచి 1724 వరకూ 37 ఏళ్ల పాటూ మొఘల్ సర్కారును, సేనలను గడగడలాడించిన ఆ వీరుడు తాటికొండ, ఖిలాషాపూర్ కేంద్రాలుగా యుద్ధం కొనసాగించాడు. సాధారణంగా కోటల్ని కట్టేది రాజులు, మహారాజులు, సమ్రాట్టులు, చక్రవర్తులు. కానీ కల్లు గీసేవాడు కట్టిన కోటలు ఇవి. పుట్టింది 1650లో కల్లుగీత కుటుంబంలో. మొఘల్‌ల అరాచకాలను, విద్వేష దాడులను చూసి పాపన్న లావాలా మరిగిపోయేవాడు. బడుగుల సేనకు ప్రాణం పోశాడు. పన్నెండు మంది బహుజన మిత్రులతో మొదలైన పాపన్న సేన పన్నెండు వేలకు పెరిగింది. రెడ్లు, బ్రాహ్మణులు, వెలమలు అన్న తేడా లేకుండా కులమతాలకతీతంగా అందరూ పాపన్న సేనలో చేరారు. "అదిగో పాపన్న వస్తావుంటే కుందేళ్లు కూర్చుండబడెను, లేడిపిల్లలూ లేవలేవు, పసిబిడ్డలు పాలు తాగరు, నక్కలు సింహాలు తొక్కబడును" అదీ పాపన్న శౌర్యం. మొఘలుల పన్ను వసూలును, దౌర్జన్యాన్ని పాపన్న సవాలు చేశాడు. నవాబులు, జమీందార్లపై దాడులు చేసి, కోటల్ని కొల్లగొట్టాడు. ఆ డబ్బును గ్రామాల్లో పంచేవాడు. ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ గుడులు, గోపురాలు కట్టాడు. ఆ రోజుల్లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశాడు. మొఘల్ నిరంకుశత్వ పాదాల కింద నలుగుతున్న ప్రజాధర్మాన్ని పునరుద్ధరించాడు. నల్లగొండలో భువనగిరి, వరంగల్లులో తాటికొండ, కొలనుపాక, చేర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్‌లలో కోటలు కట్టించాడు. 1675లో సర్వాయిపేట గ్రామాన్ని ఏర్పాటు చేశాడు. అక్కడ ఒక కోటను కట్టించాడు. అయితే అలాంటి వీరుడి రాజధాని ఖిలాషాపూర్. ఇక్కడి కోటలు అన్నీ కూడా శత్రు దుర్భేద్యమైనవి. చుట్టూ ఉన్న కొండలు కోటకు తొలి రక్షణ కవచంలా నిలిచాయి. కోటలలో నాలుగు పెద్ద బురుజులు, పలు ద్వారాలున్నాయి. ఆ ద్వారాలన్నీ కూడా ఏనుగుల వంటి పెద్ద జంతువులు రావడానికి వీల్లేకుండా చిన్న చిన్నగా ఉన్నాయి. శత్రువుపై తుపాకులు గురిపెట్టేందుకు ఏర్పాట్లున్నాయి. దొంగ దెబ్బ తీసేందుకు మలుపులు, ఇరుకు సందులు ఉన్నాయి. అవసరమైతే పారిపోయేందుకు మూడు సొరంగాలున్నాయి. ఒకటి తాటికొండ కోటకు, మరొకటి నాంచారి బావికి ఉన్నాయి. మూడో సొరంగం ఎక్కడికి వెళుతుందన్నది ఎవరికీ తెలియదు. ఈ కోట గోడలు, బురుజులు, ద్వారాలూ, లోపలి నిర్మాణాలు పాపన్న గౌడ్ వ్యూహ నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనాలు. ఈ కట్టడం అతని యుద్ధతంత్రం ఎలాంటిదో తెలియజేస్తోంది. కాకతీయులు, ముసునూరి నాయకులు, రెడ్డిరాజుల స్వాతంత్ర్య పతాకాలు మురికిపట్టి, చిరిగిపోయి, తెలుగు గుండెపై మొఘల్ జెండా నాటుకుపోయిన చీకటి రోజుల్లో.. వెలుగు రేఖ సర్వాయి పాపన్న. ఓరుగల్లు, నల్లగొండలు కలిసే చోట రైతుల పొలాలు ఎండిపోకుండా చెరువులు తవ్వించాడు. చెక్‌డ్యామ్‌లు కట్టించాడు. గ్రామీణుడికి బువ్వ దక్కాలన్న తాపత్రయం పాపన్న జీవితమంతా కనిపిస్తుంది. పాపన్న ఓరుగల్లు నేలలో పుట్టిన వీరుడే కావచ్చు. కానీ తెలుగు, కన్నడ నేలలను విముక్తం చేయాలన్న కల ఆయన కళ్లలో సదా మెదలాడేది. ధూల్మిట్ట గ్రామంలో ఉన్న వీరశిల మీద పాపన్న గురించిన శాసనంలో ఇలా రాసి ఉంది "బండి పోతగౌడ/ షాపూర్ ఖిలా పులిగౌడ/ యేబదిరొడ్డి షర్వారాయుడ/ సౌదరు పాపడు.." అని. ఆ శాసనంపై, శత్రువును వలపన్ని బంధించే పాపడి వ్యూహానికి ప్రతీకగా సాలెపురుగు, పరాక్రమానికి ప్రతీకగా సింహం, రాజ్యమేలిన కారణంగా రాజలాంఛనంగా ఛత్రం ఉంటాయి. మొఘల్ సుల్తాన్ బహదూర్ షా మాయోపాయంతో తాటికొండ, ఖిలాషాపూర్ కోటలపై దాడి చేశాడు. పాపన్న దాన్ని తిప్పికొట్టడమేగాక అటు ఓరుగల్లు, ఇటు గోల్కొండ కోటలపై




దాడి చేసి వాటిని జయించాడు, మొఘలుల్ని మట్టి కరిపించాడు. పలు రోజులు యుద్ధం సాగింది. అందరినీ దునుమాడాడు, చివరికి పోరాడుతూనే యుద్ధభూమిలో పాపన్న ప్రాణం వదిలాడు. తాటికొండ, ఖిలాషాపూర్ కోటలను చూడండి. అక్కడ పాపన్న విగ్రహాలు ఉంటాయి. కోట అంతా కలయతిరిగాక ఒక్క నిమిషం ఆ విగ్రహం ముందు నిలబడండి. మన నేలను తిరిగిన మన పాపన్నను మదినిండా తలచుకోండి.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷–రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# హార్మ్యూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు



అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హార్మ్యూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హార్మ్యూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# అన్నదాత ఆగమాగం

సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తెచ్చిన మక్కలు, పసుపు పంటలు తడిసిపోయాయి. మిరప పంటకూ భారీగానే నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 6,155 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతింది. 1,200 ఎకరాల్లో వరి, 1,400 ఎకరాల్లో మొక్కజొన్న, 550 ఎకరాల్లో నువ్వుల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలో 40చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడటంతో విద్యుత్తు లైన్లు దెబ్బతిన్నాయి. కథలాపూర్ మండలం తక్కలపల్లిలో 11 కేవీ విద్యుత్తు స్తంభాలు నేల కూలాయి. వెల్గటూరు మండలం బీరుసాని గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వంట గదిపై చెట్టు విరిగిపడింది. భీమారం, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం తదితర మండలాల్లో చెట్టు కొమ్మలు రోడ్డుపై విరిగిపడ్డాయి.సిరిసిల్ల జిల్లాలో మొక్కజొన్న, మామిడి పంటలతో పాటు కల్లాల వద్ద ఆరబోసిన పొద్దుతిరుగుడు గింజలు తడిసిపోయాయి. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట, కుర్తిలింగంపల్లి గ్రామాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని పలు మండలాల్లో వరి గింజలు నేలరాలాయి. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని పారువెళ్ల, మాదాపూర్‌లో మొక్కజొన్న పంట నేలవాలింది. మామిడికాయలు రాలిపోయాయి. పెద్దపల్లి జిల్లాలో 2,231 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అంతర్గాం, ధర్మారం, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లోని 55 గ్రామాల్లో 410 ఎకరాల్లో వరి పంట, 1,757 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. మంచిర్యాల జిల్లాలో 2,143 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 1,792 ఎకరాల్లో మొక్కజొన్న, 351 ఎకరాల్లో వరి పంటకు నష్టం కలిగింది. గాలులతో కొన్నిచోట్ల విద్యుత్తు స్థంభాలు కూలాయి. జైపూర్, నెన్నెల, భీమారం, చెన్నూర్‌లో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో చెట్లు విరిగి తీగల మీద పడటంతో విద్యుత్త సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,600 ఎకరాల్లో వరి సహా మొత్తంగా 2,800 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.

# ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!:

వీడియోను ఆయన పంచుకున్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు తెచ్చే ఈ వీడియో ఇప్పుడు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రచార వీడియోలో ఏపీలోని పలు సుందర ప్రదేశాలను దేశంలోని ఇతర ప్రముఖ పర్యాటక కేంద్రాలతో పోల్చి చూపించారు. "ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్... సిక్కిం కాదు కైలాసగిరి... సుందర్ బన్స్ కాదు కోరింగ... తమిళనాడు కాదు సింహాచలం... గోవాలోని బాగా బీచ్ కాదు రుషికొండ బీచ్... ఇది కేరళ కాదు కోనసీమ... ఇది ఆంధ్రప్రదేశ్" అంటూ సాగే ఈ వీడియో రాష్ట్రంలోని ప్రకృతి రమణీయతను కళ్లకు కడుతోంది.

ఈ వీడియోతో పాటు లోకేశ్ ఒక సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. "పవిత్ర ఆలయాల్లోని మంత్రోచ్ఛారణల నుంచి అంతులేని సముద్ర తీరం వరకు, కాలుష్యానికి దూరంగా ఉన్న కొండల అందాల వరకు ఆంధ్రప్రదేశ్ ఆత్మకు ఓ గొప్ప ప్రయాణం లాంటిది. ఇక్కడ ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాలు అన్నీ ఒకేచోట సంగమిస్తాయి. రండి, ఆంధ్రప్రదేశ్ మ్యాజిక్‌ను అనుభూతి చెందండి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన







## క్లిష్ట పరిస్థితుల్లోనూ అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రజలకు తెలియాలి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు

**కర్నూలు, నంది పత్రిక....** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ గా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ మార్చి 31 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఏ విధంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందో ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. 2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉందని,వెంటి లెటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారం తో చంద్రబాబు చక్కదిద్దుతున్నారని మంత్రి తెలిపారు. అధికారం మారితే అభివృద్ధి కోసం మారాలి కానీ విధ్వంసం వైపు మారకూడదని మంత్రి తెలిపారు. విభజన సమయంలో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, కేవలం 46 శాతం మాత్రమే వనరులు దక్కాయని, నిత్యం ప్రకృతి విపత్తులు, తుఫానుల తో అల్లాడే రాష్ట్రాన్ని చంద్రబాబు మెరుగైన పాలనతో గాడి లో పెట్టారని తెలిపారు. రాష్ట్ర విభజన కంటే 2019-24 లో ఎక్కువ నష్టం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూ, క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్లను అందించడం జరుగుతోందన్నారు. పెన్షన్ల కోసం 2026-27 లో రూ. 33,485 కోట్లు, దీపం 2 పథకం కోసం రూ.2601 కోట్ల, స్త్రీ శక్తి కోసం రూ.1420 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9668 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కోసం రూ. 6600 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆర్థిక సంక్షోభం ని అవకాశంగా తీసుకొని ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16300 టీచర్లను భర్తీ చేయడం జరిగిందన్నారు.. గత ఐదేళ్ల పాలనలో ఒకటి టీచర్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు 2005 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 4,5 లక్షల మందికి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే, అందరికీ ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామన్నారు.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను అందించడం జరుగుతోందన్నారు.. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి 20,000 చొప్పున అందిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లకు సేవలో భాగంగా 15000 అందిస్తున్నామన్నారు. అలాగే మత్స్యకారులకు కూడా సాయం చేయడం జరుగుతోందన్నారు. ఉగాదికి జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామన్నారు. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామన్నారు.

**గత 5 ఏళ్ల పాలన లో విద్యార్థులను మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేది కాదన్నారు.** నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి ని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నామన్నారు. అమరావతి ద్వారా వచ్చే ఆదాయాన్ని 175 నియోజకవర్గాలకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిన పరిస్థితి నుంచి 2027 కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దుతున్నామన్నారు.. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. రాష్ట్రం వదిలి పారిపోయిన పారిశ్రామిక వేత్త లను, పరిశ్రమలను తిరిగి తీసుకొస్తున్నామన్నారు. రైతులు నష్టపోకుండా పంటలను కొనుగోలు చేసి ఆదుకుంటున్నామన్నారు. కర్నూలు జిల్లా లో 52 శాఖలకు రూ. 2833, 48. 61 లక్షలతో ఈ ఏడాది బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. రూరల్ డెవలప్మెంట్, వైద్య విద్య, పాఠశాల విద్య, పంచాయతీరాజ్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లకు ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు.. ఇది కాక జిల్లాలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు 2394,24.63 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. రిలయన్స్, సిగాచి, విరూపాక్షి బల్క్ డ్రగ్, అగస్త్య సోలార్ తదితర పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు..కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పై మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చంద్రబాబు ఆదేశించారు. త్వరలోనే కర్నూలు పశ్చిమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తుంగభద్ర డ్యామ్ కు 33 గేట్లకు గానూ, 19 గేట్లు కొత్తవి ఏర్పాటు చేశాం. మిగిలిన గేట్లను మే చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉందని నిపుణులు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి, ప్లంజ్ పూల్ మరమ్మతులు చేపట్టామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం మొన్ననే రూ. 59 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు.. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కోసం ఒక సంవత్సరంలో రూ.3860 కోట్లు ఖర్చు పెట్టామని, గత ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, తట్టెడు మట్టి కూడా తీయలేదని, మోటార్లకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం కరెంటు కోతలు లేవని, ప్రతి రంగంలో ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు తెచ్చారని మంత్రి తెలిపారు.. బడ్జెట్ ఔట్రీచ్ గురించి ప్రజలకు తెలియాలని, ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీ జిల్లాలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేయాలని మంత్రి సూచించారు.



## రాష్ట్ర ప్రభుత్వం చేసిన బడ్జెట్ కేటాయింపుల గురించి ప్రజలకు స్పష్టమైన అవగాహన తప్పనిసరి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా

**కర్నూలు నంది పత్రిక.....** రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోటీ పడి క్యాపిటల్ ఎక్స్పెండిచర్ ను (మూలధన వ్యయం) పెంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి వివరించారు. గత 20-21 నెలల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సంక్షేమం కూడా అమలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రెవెన్యూ పెంచుతూ, క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పెంచేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. కర్నూలు కార్పొరేషన్ లో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు రూ. 142 కోట్ల రూపాయల పనులు జరిగాయన్నారు. పత్తికొండ వద్ద టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు పనులు జరుగుతున్నాయని ..అదేవిధంగా కూడా ఎమ్మిగనూరులో ఏపీఐఐసీ ద్వారా రెండవ దశ పనులు కూడా జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బడ్జెట్ కేటాయింపుల గురించి ప్రజలకు స్పష్టమైన అవగాహన తప్పనిసరి అని మంత్రి తెలిపారు.



## సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి గల నాయకుడు ముఖ్యమంత్రి

### కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి



**కర్నూలు నంది పత్రిక....** కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి గల నాయకుడు ముఖ్యమంత్రి అని అభినందించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న “2047 విజన్” కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన “పి4 కార్యక్రమం” ద్వారా బంగారు కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శకుల సహకారంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు స్థిరమైన అభివృద్ధి అవకాశాలు కల్పించబడుతున్నాయని వివరించారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధి పరంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొంటూ, తాగునీటి అవసరాల కోసం రూ. 64 లక్షలు, రామచంద్రపురం గ్రామానికి రూ. 4 లక్షలు, దేవమల ప్రాంతానికి రూ. 1.25 కోట్లు, అంబేద్కర్ నగర్ అభివృద్ధికి రూ. 2.19 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు త్వరలోనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోడుమూరు నియోజకవర్గానికి తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా రూ. 33 కోట్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీశైలం దేవస్థానంలో ఏప్రియల్ 1 అక్కమహాదేవి జయంతి





**శ్రీశైలం మార్చి 31 (నంది పత్రిక)** శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన అక్కమహాదేవి వారి జయంత్యోత్సవం చైత్రపౌర్ణమి సందర్భంగా రేపు (01.04.2026) ఉదయం గం.9.00 నుండి సంప్రదాయబద్ధంగా నిర్వహించ బడుతుంది. ఈ జయంత్యోత్సవము నందు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవివారికి అభిషేకం, విశేషార్చనలు జరిపించబడుతాయి. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ జీవిత భాగస్వామిగా భావించి తరించింది. శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత,కన్నడ భాషలలో ఎంతో ప్రవీణురాలని చెప్పబడుతోంది. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తే కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాల వాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహలలో కొంత కాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు ఇక్కడి కదళీవనంలో మరికొంత కాలం తపస్సు చేసి, ఈ కదళీవనంలోనే సిద్ధి పొందిందని చెప్పబడుతోంది. అక్కమహాదేవిజయంతిని పురస్కరించుకుని (01.04.2026) సాయంకాలం నిత్యకళారాధన వేదికపై అక్కమహాదేవి జీవిత విశేషాలపై ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేయబడింది.

## వాయిదా పడ్డ వేలం పాటలు



**బేతంచెర్ల మార్చి 31 ( నందిపత్రిక ).** 2026 -2027 కు సంబంధించి బేతంచెర్ల నగర పంచాయితి పరిధి లో సంత మార్కెట్,దినసరి, కూరగాయల మార్కెట్,వారపు సంత, బండ్లమెట్ట కబేలా తదితర వాటి వేలాలకు సంభందించి 31/3/2026 మంగళ వారం నాడు జరిగే బహిరంగ వేలాలను, అనివార్య కారణాల వల్ల నిర్వహించలేదు. వేలాలను వాయిదా వేసినట్లు బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ తెలిపారు. తరువాయి బహిరంగ వేలం పాటలు నిర్వహించే తేదీని ప్రకటన ద్వారా తెలియ జెస్తామని ఆయన తెలియ జేశారు.

## కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన... కర్నూలు ఎస్పీ.



**కర్నూలు నంది పత్రిక...** కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు ని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళవారం ఇంచార్జ్ మంత్రి కి ఎస్పీ పూల మొక్కను అందజేశారు.

## సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థి నిలు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు నంది పత్రిక....** విద్యార్థులు వారి లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగించుకొని ఉన్న స్థానాలకు వెళ్లాలని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. కర్నూలు లో మలబార్ గోల్డ్ సంస్థ ఇంటర్ విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందజేశారు. కర్నూలు కేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా జాయిట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే అమ్మాయిలకు సీఎస్ఆర్ నిధుల కింద పదివేల రూపాయలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మారుమూల ప్రాంతాల విద్యార్థులు సైతం అత్యున్నత పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఉన్నత లక్ష్యం తో పాటు సెల్ ఫోన్ లేదా ల్యాప్ టాప్, ఇంటర్నెట్ సౌకర్యం ఉంటే విద్యార్థులు ఎలాంటి కోచింగ్ లేకున్నా వారి కలలను నెరవేర్చుకోవచ్చని తెలిపారు. తాను కుడా అదేవిధంగా చదివి కలెక్టర్ అయినట్లు విద్యార్థులకు తెలిపారు. ఈకార్యక్రమంలో కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఇంటర్ ప్రాంతీయ అధికారి లాలప్ప , మాలబార్ గోల్డ్ ప్రతినిధి నూరుల్లా, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక....** కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ , ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా జిల్లాలో గనుల అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనపై ఎంపీ నాగరాజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో చర్చించారు...



# కలెక్టర్ కృషితో చెంచుగూడెం లో సమస్యలు బలాదూర్





**బండి ఆత్మ కూరు నందిపత్రిక మార్చి 31:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమల్లకుంట చెంచుగూడెంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేపడుతున్న అభివృద్ధి పనులు లక్ష్యసాధన దిశలో పరుగులు పెడుతూ ఉన్నాయి. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ (పి 4) ద్వారా అతి పేద కుటుంబాలను గుర్తించి అటువంటి వారిని అభివృద్ధి పథం వైపు తీసుకొని రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు.పి 4 ద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతవాసులు ఇతరులకు మార్గదర్శకం కావాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసే బాధ్యత ఆయా జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమల్లకుంట చెంచుగూడెంను దత్తత తీసుకున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గత ఏడాది జూలై 17న చెంచుగూడెం ను సందర్శించి దత్తత తీసుకున్న విషయాన్ని ప్రకటించారు. కలెక్టర్ చెంచుగూడెం కు రాకముందు ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సర్వే చేయించారు. గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గిరిజనులంతా సారామానుకుంటేనే మీ జీవితాలు బాగుపడతాయంటూ వారికి అవగాహన కల్పించారు. 45 చెంచు కుటుంబాలకు రెడ్ క్రాస్ ఐటీడీఏ తరఫున వంట సామాన్లు బెడ్ షీట్లు టాలిన్ పట్టలను ప్రారంభంలోనే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు గిరిజనులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చెంచుగూడెంలో దేవాలయం శిథిలం అయిపోయిందని దానిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడి నుండి తాము భూములను సాగు చేసు కుంటున్నామని వాటిని ఆన్లైన్లో నమోదు చేయించి పాసుబుక్కులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. గూడెంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని ఓవర్ హెడ్ ట్యాంకును కూడా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. గూడెంలో సమస్యలన్నీ తీర్చేందుకు తాను కృషి చేస్తారని కలెక్టర్ వారికి ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది డిసెంబర్ 21న తిరిగి గూడెంలో పర్యటించారు. గిరిజనుల విజ్ఞప్తి మేరకు పాడు బడిన దేవాలయాన్ని పునరుద్ధరించి ప్రత్యేకంగా పూజ నిర్వహించారు. 32 మంది గిరిజన కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. నాయకులు అప్పట్లో సంత జూటూరు నుండి లింగాపురం వరకు ఉన్న రోడ్డును మరమ్మతు చేయించాలన్న విజ్ఞప్తి మేరకు సిఎస్ఆర్ గ్రాంట్ కింద 14.5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఫారసు మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్డు ను నిర్మించేందుకుగాను 20 లక్షల రూపాయల విధులను కూడా మంజూరు చేయించారు. తిరిగి రెండు రోజుల క్రితం కలెక్టర్ రాజకుమారి గనియ చెంచుగూడెం ను సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూడా పాలుపంచుకున్నారు. గూడెంలో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను సైతం ప్రారంభించారు. 26 మంది గిరిజనులకు పక్క గృహాలు నిర్మించి అట్టహాసంగా వాటిని ప్రారంభించి గిరిజన దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు. గిరిజన గూడెంలో అంగన్వాడీ కేంద్ర నిర్మాణంతో పాటు, మరికొన్ని చిన్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారు. కలెక్టర్ చెంచుగూడెంను దత్తత తీసుకున్న కారణంగా గిరిజన కుటుంబాలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాయి. కలెక్టర్ చొరవతోనే తమ గూడెంలో అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ సేవలను గిరిజనులు కొనియాడుతున్నారు. చెంచు గూడెంలో అభివృద్ధి పనులు జరిగేందుకుగాను రెవిన్యూ, పంచాయతీరాజ్, రక్షిత గ్రామీణ నీటిపారుదల శాఖ, ఐటిడిఏ, హౌసింగ్ శాఖకు చెందిన అధికారులు తమ వంతు పాత్ర ను పోషించారు. చెంచు గూడెం అభివృద్ధి విషయంలో జి సి పాలెం సర్పంచ్ కంచెర్ల శోభారాణి తో పాటు ఆమె భర్త కంచర్ల లింగారెడ్డి సంపూర్ణ సహకారం అందించారు.కలెక్టర్ కృషితో చెంచు గూడెంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆశిద్దాం.







## మహిళా సాధికారతకు 'శిల్పా' భరోసా...217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాల పంపిణీ.... నాగిని రవిసింగారెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 31 ( నంది పత్రిక )** నంద్యాలలో మహిళా శక్తికి ఆర్థిక చేయూతనిస్తోంది శిల్పా మహిళా సహకార్ బ్యాంక్. పేదింటి మహిళలు స్వయం ఉపాధిలో రాణించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ బ్యాంక్ అడుగులు వేస్తోంది. తాజాగా ఆర్థిక సంవత్సర ముగింపు సందర్భంగా 217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాలను బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పంపిణీ చేశారు. మహిళా స్వయం శక్తికి నంద్యాల శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చిరునామాగా మారుతోంది. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈ బ్యాంక్ గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఆర్థిక సంవత్సర ముగింపు వేళ, బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా భారీగా రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ కేవలం మహిళల కోసమే ఈ బ్యాంక్ నడుస్తోందని తెలిపారు. వేలాది మంది మహిళలు ఈ రుణాలతో స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెల నుండి 5 వేల నుండి 25 వేల వరకు రుణ పరిమితిని పెంచినట్లు ప్రకటించారు, అలాగే భవిష్యత్తులో లక్ష రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు."మహిళలు ఒక ప్రణాళికాబద్ధంగా పొదుపు చేసుకోవాలని, ఉన్న వనరులతోనే ప్రగతి సాధించాలన్నారు. పేదింటి మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనేదే మా ఆశయం అని అందుకే అతి తక్కువ వడ్డీకే ఈ రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. రుణాల అందుకున్న మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, నంది పత్రిక.....** రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరల ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ లాంటివి ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, నేషనల్ హైవే కర్నూలు,అనంతపురం, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు.. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలు కుడా నుండి రాగానే త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. ఉల్లిందకొండ వద్ద పిస్తా హౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులు వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. అదే విధంగా నన్నూరు టోల్ గేట్ వద్ద కూడా ఇల్యూమినేషన్ లైటింగ్ పనులు చేయాలన్నారు. హైవే మధ్యలో ఉండే మీడియన్ల ఏమైనా ఓపెన్ చేసి ఉంటే వాటిని మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే పనులలో పురోగతిని తీసుకొని రావడంతో పాటు, గడువులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నేషనల్ హైవే పిస్తా హౌస్ నుండి చిన్నటేకూరు వరకు, నన్నూరు టోల్ గేట్ వద్ద హై మాస్ ఇల్యూమినేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే అప్రోచ్ రోడ్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అదే విధంగా స్పీడ్ బ్రేకర్ లకు పెయింటింగ్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డి టీ సీ శాంత కుమారి, ఎన్ హెచ్ పిడి లు, తదితరులు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశాన్ని రాజ్యాంగ పరిధిలోకి చేర్చండి

### రాజ్యాంగ సవరణ తో మాత్రమే స్థిరమైన రాజధాని ఏర్పాటు: కర్నూలు డిసిసి అధ్యక్షులుఅడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**కర్నూలు నందిపత్రిక** స్థానిక కళావెంకట్రావు భవనం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 28.03.2026న అమరావతిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని తీర్మానం రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ పాలనలో స్పష్టత, పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచే దిశగా ఒక సానుకూల అడుగు మాత్రమే అని అన్నారు. అయితే ఒక ఉన్నత న్యాయవాదిగా, న్యాయపరంగా ఇది కేవలం సిఫారసు మాత్రమే, చట్ట సవరణ అధికారం పార్లమెంట్‌దే మరియు భవిష్యత్తులో మార్పులకు అవకాశం ఉంటుంది అని అన్నారు. కాబట్టి దీర్ఘకాల స్థిరత్వం కోసం రాజధాని అంశాన్ని రాజ్యాంగంలో చేర్చడం సముచితం, ఎందుకంటే ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు ఉన్న కఠిన ప్రమాణాలు దీన్ని దాదాపు శాశ్వతంగా నిలబెడతాయి అని అన్నారు. ఇదే సమయంలో రాజధాని వ్యవస్థపై అంశం సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో ఉండటం గమనార్హం. మొత్తంగా, రాష్ట్ర రాజధాని తరచుగా మారే అంశం కాకపోవడంతో, ప్రస్తుత తీర్మానం ఒక ముందడుగు అయినప్పటికీ, నిజమైన స్థిరత్వం రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే సాధ్యమవుతుంది అని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురవాలి అని, కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానికి సానుకూలంగా ఉంది అని, కానీ రాయలసీమ ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాట ప్రకారం హై కోర్టు బెంచ్ మరియు ఇతర సదుపాయాలు వెంటనే కల్పించాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు.

## రైతుల సమస్యలను పరిష్కరించడమే మా పార్టీ లక్ష్యం

### పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు నంది పత్రిక.....** కాటసాని రామభూపాల్ రెడ్డి కృషితో భూ నిర్వాసిత రైతులకు న్యాయం. ఓర్వకల్లు మండలం పరిధిలోని పాలకొలను, హుసేనాపురం గ్రామాలకు చెందిన డిఆర్డిఓ భూనిర్వాసిత రైతులు తమకు న్యాయం జరిగిందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి కృషి వలన భూ పరిహారం అందడంతో రైతులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 21 మంది రైతులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు ఎకరాకు రూ. 4.30 లక్షల చొప్పున మొత్తంగా రూ. 1 కోటి 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించబడినట్లు వెల్లడించారు.కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం జరిగిందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని రామభూపాల్ రెడ్డి కృషితో భూ నిర్వాసిత రైతులకు న్యాయం.ఓర్వకల్లు మండలం పరిధిలోని పాలకొలను, హుసేనాపురం గ్రామాలకు చెందిన డిఆర్డిఓ భూనిర్వాసిత రైతులు తమకు న్యాయం జరిగిందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి కృషి వలన భూ పరిహారం అందడంతో రైతులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మొత్తం 21 మంది రైతులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు ఎకరాకు రూ. 4.30 లక్షల చొప్పున మొత్తంగా రూ. 1 కోటి 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించబడినట్లు వెల్లడించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం జరిగిందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని రామభూపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు..



## సభ్యత్వంలో రికార్డుల మోత జనసేన పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్.

**శిరివెళ్ల :-(నంది పత్రిక)** జనసేన పార్టీ సిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డుల మొత్త మోగించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మండల కన్వీనర్ గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నరేంద్ర యాదవ్ విశేష కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ సుప్రీం లీడర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొనిదేల పవన్ కళ్యాణ్ గారిపై ఉన్నటువంటి అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ ప్రజల్లో పార్టీని విస్తృత పరిచేందుకు నరేంద్ర యాదవ్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేసి రికార్డుల మోత మోగించారు. నంద్యాల జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మరియు కొణిదెల నాగేంద్ర బాబు గారు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఇరిగెల బ్రదర్స్ నుండి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు.గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ విజయం సాధించిన జనసేన పార్టీ.. అధికారంలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని విలేఖరులతో పేర్కొన్నారు.



# ఉత్తమ సేవలకు గుర్తింపే ఆత్మీయ వీడ్కోలు...

## స్టేట్ కాన్సర్ ఇన్స్టిట్యూట్ మొదటి సిఎస్ఆర్ఎంవో డా. హేమ నళిని కి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు...




**కర్నూలు నందిపత్రిక** స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ హేమనళిని పదవీకాలంలో సేవలు అమోఘమని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్.కె ప్రకాష్ అన్నారు. మంగళవారం స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో ఇన్స్టిట్యూట్ యందు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఏపీజిడిఏ అసోసియేషన్ సంయుక్తంగా సిఎస్ఆర్ ఎం ఓ డాక్టర్ హేమనలిని పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వారు గ్రామీణ స్థాయిలో జిల్లా స్థాయి హాస్పిటల్ లో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో వివిధ హోదాల్లో పనిచేసిన మంచి అనుభవం ఇన్స్టిట్యూట్ కు మంచి పేరు తెచ్చారని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ సేవలను పూర్తి చేసుకున్నారని కొనియాడారు. పని విషయంలో నిక్కచ్చిగా ఉంటూ ఎటువంటి ఆరోపణ రాకుండా పదవీ విరమణ తీసుకోవడం గొప్ప విశేషం అన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ హేమ నళిని మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీస్ కాలం చాలా సంతృప్తి ఇచ్చిందని కరోనాలో సమాజానికి వీలైనంత ఎక్కువగా చేయగలిగానని రిటైర్మెంట్ కు ముందు క్యాన్సర్ రోగులకు సేవలు అందించడం చాలా సంతృప్తి ఇచ్చిందని ఇదంతా దైవ కృప అని మన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తే మనకు దైవం కూడా మంచి స్థానాలను అందిస్తుందని తెలిపారు. ఏపీజిడిఏ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ డా. హేమనళిని అన్ని రకాల విభాగాల నుంచి ఎంతో అనుభవం గడించి స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కు, జి జి హెచ్ కు ఉత్తమ సేవలందించారని కొనియాడారు. ఏపీజి డి ఏ సభ్యుల సమస్యల కొరకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సభ్యులందరూ సహకరించాలని కోరారు. అధికారిక కార్యక్రమాల వల్ల అడిషనల్ డీఎంఈలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ డాక్టర్ వెంకటేశ్వర్లు ముందుగా వచ్చి వ్యక్తిగతంగా అభినందనలు తెలిపి సన్మానంచారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్స్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపర్ ఇండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి, పెథాలజీ ఆంకాలజీ ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్లు డా. వరలక్ష్మి ,

డా. ప్రశాంతి, డా. రాజా రవి కుమార్, డాక్టర్ శివప్రసాద్ డాక్టర్ చైతన్యవాణి, డా. నరేష్, ఏపీ జి డి ఏ కోశాధికారి డా. దమామ్ శ్రీనివాసులు, డా.వెంకట

రమణ నర్సింగ్ సూపరిండెంట్, శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి.





**2 వేల 4 వందలు రూపాయలు మద్దుతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి.**

**ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మండల కమిటి డిమాండ్.**

**బేతంచెర్ల మార్చి31 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామాలలో రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్నలను,ఏపీ రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి నాయకులు మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మొక్కజొన్న పంట రైతులతో కలిసి మాట్లాడారు. రైతులు నిస్పృహ, నిరాశలతో తమ గోడును, రైతు బృందానికి వినిపించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ, మొక్క జొన్నలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,ప్రతి రైతు పండించిన, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నమ్మ బలికాయి. రైతులకు అనేక హామీలు గుప్పించాయి.మొక్క జొన్నలకు ఒక క్వింటాలుకు 2 వేల 4 వందలు రూపాయలు మద్దతు ధర ప్రకటించాయి కానీ,గత ఖరీఫ్ సీజన్ లో గాని, ప్రస్తుత రబీ సీజన్లో గాని, రైతులు ఎంత మొర పెట్టుకున్నా, మొక్క జొన్నకు కొనుగోలు కేంద్రాలను, రాష్ట్ర కూటమి ప్రభుత్వం, ఎక్కడా కూడా ఏర్పాటు చేయలేదు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడం వల్ల,రైతు ఆరుగాలం శ్రమించి, అప్పులు చేసి, చేతికోచ్చిన పంటను క్వింటాలు 14 వందలనుండి 17 వందల రూపాయల వరకు దళారులకు అమ్ముకొని,నష్టాల బారిన పడినాకూడా, ఈ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టింత నొప్పి కూడా లేదు. పేరుకు మా కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు, మొదటి ప్రాధాన్యత ఇస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్పా, రైతులకు మేలుచేసే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం కానే కాదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిచి, ప్రభుత్వం ప్రకటించిన 2వేల 4 వందల రూపాయల మద్దతు ధరకు, రైతు పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని, రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి కార్యదర్శి పి.రామ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమలో రైతుసంఘం మండల అధ్యక్షులు సిహెచ్.మద్దిలేటి స్వామి, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు నీలి వెంకట కృష్ణా రెడ్డి, రైతు సంఘం నాయకులు బి. బాల శేఖర్,గొర్లగుట్ట తిరుపాలు, రాముడు,ఆదిలక్ష్మి తదితర రైతులు పాల్గొన్నారు.

# సేవాపథంలో ఎం. కృష్ణాపురం మార్గదర్శులు దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్






**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్న దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి**

**గ్రామస్తులకు అండగా ఉంటూ 'బంగారు కుటుంబాలు'గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం :- దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 31 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గం, గోస్పాడు మండలం, ఎం. కృష్ణాపురం గ్రామానికి చెందిన లేట్ దండే రంగారెడ్డి గారి కుమారులు ప్రముఖ సామాజిక కార్యకర్తలు,ౘ4 మార్గదర్శులు దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. మంగళవారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారు మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్ నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి గ్రామంలో తాము చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించిన నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్ , జిల్లా మంత్రి ఫరూక్, గ్రామాభివృద్ధిలో వారు చూపిస్తున్న చొరవను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టినౘ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) కార్యక్రమం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. గ్రామంలో నీటి కొరతను నివారించి, ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పింఛన్లు అందని నిరుపేదలను గుర్తించి, సొంత నిధులతో నెలకు రూ. 2,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతి కోసం ప్రతి గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం రూ. 5,000, ఆడపిల్లల వివాహాలకు రూ. 10,000 సహాయం అందిస్తున్నామన్నారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధులకు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు హైదరాబాద్ వంటి నగరాల్లో ఉపాధి అవకాశాలు లభించేలా సహకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్ గారి ప్రోత్సాహంతో గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. మా సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్ గారు , జిల్లా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు , జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు , నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గారు,జాయింట్ కలెక్టర్ కార్తీక్ గారు స్వయంగా గుర్తించి అభినందించడం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని వారు తెలిపారు . ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆకాంక్షించినౘ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) స్ఫూర్తిని ఎం. కృష్ణాపురం గ్రామంలో దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లు నిజం చేసి చూపిస్తున్నారని . ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలతో పాటు, సమాజం పట్ల బాధ్యతతో సొంత నిధులను వెచ్చించి పేద ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దాలనే వారి సంకల్పం మిగతా వారికి మార్గదర్శకమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పింఛన్లు అందని వారికి ఆర్థిక సాయం చేయడం, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడటం, అంత్యక్రియలు మరియు వివాహాలకు సాయం అందించడం వంటి కార్యక్రమాలు వారి మానవత్వాన్ని చాటుతున్నాయని . ఇలాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులకు ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు



# గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో సి.సి. రోడ్లను ప్రారంభించిన మంత్రి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 31 ( నంది పత్రిక )** నంద్యాల మండలం గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో అభివృద్ధి పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్లను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే రాష్ట్ర అభివృద్ధి అని, ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు . గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుంతనాల మరియు బి.శివరామపురం గ్రామలలో నిర్మించిన సి.సి. రోడ్డు వల్ల స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని, రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు కులమతాలకు అతీతంగా అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆశయమని, అధికార యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అధికారులు, గ్రామ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతనాల సర్పంచ్ ఎం. నాగలక్ష్మి, గుంతనాల గ్రామ టిడిపి ఇంచార్జి నాగేశ్వరరావు, మిట్నాల ఎంపీటీసీ చిలుకూరి సుజాత, కేసీ కెనాల్ నీటి సంఘాల అధ్యక్షులు చిలుకూరి రవిబాబు, టిడిపి నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గుంతనాల ఆనందరావు, ప్రదీప్ రెడ్డి, మిద్దె హుస్సేన్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# స్టేట్ లెవెల్ ఎంసెట్,నీట్ ఫ్రీ కోచింగ్ కి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు.






**బేతంచెర్ల మార్చి 31 ( నందిపత్రిక).** బేతంచెర్ల మండలము గొర్మానుకొండ గ్రామ పరిధిలోగల ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన 22 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో, వివిధ కేంద్రాలలో నిర్వహిస్తున్న ఎంసెట్ మరియు నీట్ ఫ్రీ కోచింగ్ కొరకు ఎంపిక కాబడినట్లు ప్రిన్సిపాల్ టి.మరియా దాస్ తెలియజేశారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థులకు, సంవత్సరం పాటు పాఠశాలలోనే ఆన్లైన్ ద్వారా నీట్, ఎంసెట్, ఐఐటి , జేఈఈ మొదలగు పరీక్షలకు, ఫ్రీ కోచింగ్ ఇవ్వడం జరిగిందని, ఆ విద్యార్థులకు గత వారంలో ప్రభుత్వం నిర్వహించిన ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ మార్కుల ఆధారంగా సెలెక్ట్ చేసి, వారిని రాష్ట్రంలోని నాలుగు ప్రధాన కోచింగ్ కేంద్రాలైన ఏ.పీ మోడల్ స్కూల్ డోన్, ఏ.పీ మోడల్ స్కూల్ జూపాడుబంగ్లా, చిత్తూరు జిల్లా ఏ.పీ మోడల్ స్కూల్ శాంతిపురం, శ్రీకాకుళం జిల్లా ఏ.పీ మోడల్ స్కూల్ తమడకు బాయ్స్ ని, గర్ల్స్ ని వేర్వేరు కేంద్రాలకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ ఎంసెట్, నీట్ ఫ్రీ కోచింగ్ లో విద్యార్థులకు ఉచిత వసతి సౌఖర్యం,ఉచిత భోజన సౌఖర్యం, ఉచిత మెటీరియల్ తో కూడిన ఉచిత కోచింగ్ ను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలియజేశారు. రాబోయే ఎంసెట్ మరియు నీట్ పరీక్షలలో బేతంచెర్ల ఏ.పీ మోడల్ స్కూల్ నుంచి,మంచి ఫలితాలను ఆశించవచ్చని ప్రిన్సిపాల్ టి. మరియా దాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



**కుప్పం, (నంది పత్రిక ) మార్చి 31** కుప్పం మండల పరిధిలోని మల్లనూరు పంచాయతీ పొన్నంగూరు ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు తమ పొలంను చదును చేసే భాగంలో బండరాళ్లను పాఠశాల ప్రహరీ గోడకు ఆనించి వేస్తున్నారు. పాఠశాల ప్రహరీ గోడ కంటే ఎత్తయిన బండరాళ్లను ప్రహరీ గోడ ఆనుకుని వేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బండ రాళ్లు వలన ప్రహరి గోడ కూలిపోతుందని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పని సమయాల్లో పొలం చదును చేయడం ద్వారా ఆ మట్టిని ద్వారా దుమ్ము ధూళి తరగతి గదిగి వస్తుండడం పట్ల విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# పోటాపోటీగా నంద్యాల మున్సిపల్ మార్కెట్ వేలాలు





## కూరగాయల వేలం పాటలు 51 లక్షల 15 వేలకు దక్కించుకున్న సుబ్బయ్య
## సైకిల్ స్టాండ్ వేలం పాటలు లక్షా 31 వేలకు దక్కించుకున్న షేక్ షరీఫ్.



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 31 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా వాయిదా పడుతూ వచ్చిన నంద్యాల మున్సిపాలిటీ కూరగాయల మార్కెట్ గేటు,సైకిల్ స్టాండ్ వసూళ్ల వేలం పాటకు ఎట్టకేలకు ముగింపు పలికింది. మంగళవారం మున్సిపాల్టీ ఆర్ఓ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆధ్వర్యంలో ఈ వేలంపాట జరిగింది. మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో హర్షద్, వెంకట సుబ్బయ్యల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది.

వేలంపాట ప్రారంభం నుంచే ఇద్దరు పోటీదారులు 'సై అంటే సై' అన్న రీతిలో బిడ్‌లు పెంచుతూ ఉత్కంఠభరితంగా పోటీ కొనసాగించారు. చివరికి వెంకటసుబ్బయ్య రే1 లక్షల 15 వేలతో అత్యధిక బిడ్ సాధించి కూరగాయల మార్కెట్ గేటు వసూళ్ల హక్కులను దక్కించుకున్నారు. అలాగే కూరగాయల మార్కెట్‌లో సైకిల్ స్టాండ్ నిర్వహణకు సంబంధించిన వేలం పాటలో షేక్ షరీఫ్ రూ.1 లక్ష 31 వేలతో హక్కులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వాయిదా పడుతున్న ఈ వేలంపాటను ఈరోజు విజయవంతంగా నిర్వహించగలిగాం. హర్షద్, వెంకటసుబ్బయ్యల మధ్య మంచి పోటీ నెలకొంది. చివరకు వెంకటసుబ్బయ్యకు హక్కులు కేటాయించాం. మున్సిపాలిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ వేలంపాటతో మున్సిపాలిటీకి గణనీయమైన ఆదాయం లభించనుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ వెంకట రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సొమ్ము ఒకరిది సోకు ఒకరిది.

-బిజేపీతోనే దేశాభివృద్ధి



**కొత్తపల్లి - నంది పత్రిక:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ పార్టీ విడుదల చేసిన నిధులతోనే రాష్ట్రాల్లోని ఏ ప్రాంతీయ పార్టీ అయిన అభివృద్ధి, సంక్షేమ పనులు చేయాల్సిందేనని సొమ్ము ఒకరిది. సోకు ఒకరిది అన్నట్లు చేయకూడదని బిజేపీ జిల్లా అధ్యక్షుడు అబిరుచి మధు వ్యాఖ్యానించారు. మంగళవారం మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బిజేపీ పార్టీ, ప్రధాన మంత్రి నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే కేవలం బిజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే అన్నారు. గ్రామాలలో వీధి లైట్లు వెలుగుతున్నాయన్నా, డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణం అవుతున్నాయన్నా.. పేదలు ఇళ్లు కట్టుకుంటున్నారన్నా, అవి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినవే నని అన్నారు. ఏ ప్రాంతీయ పార్టీలకైనా కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సిందేనన్నారు. కేంద్ర ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు తమ పేరు చెప్పుకుంటున్నాయన్నారు. ఈ చర్య సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కేవలం బీజేపీ పార్టీతో దేశంలో అభివృద్ధి, సంక్షేమం నడుస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్రకుమార్, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి దేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు..



# డోన్ నియోజకవర్గానికి శాశ్వత నీటి పరిష్కారం

## కౌలుపల్లెలో ఇంటింటికీ కొళాయిలు.. రూ. 50 కోట్లతో భారీ సాగునీటి ప్రణాళిక
## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ధీమా.. అధికారులతో కలిసి పనుల సమీక్ష

**నంది పత్రిక -ప్యాపిలి** నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కౌలుపల్లె గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**రూ.50 కోట్లతో సాగునీటి ప్రాజెక్టు** గ్రామాల్లో పశుగ్రాసం, సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.లక్ష జీవాలకు లబ్ధి: ఆవుకు



రిజర్వాయర్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రాంతా లకు గుంటలను, గెలవలను నింపడానికి రూ. 50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలోని లక్షకు పైగా జీవాలకు తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో రూ. 7 లక్షలతో ఇంటింటికీ కొళాయిలు వేశామని, వచ్చే ఏప్రిల్ నెలాఖరు నాటికి గోరుకల్లు రిజర్వాయర్ నీరు అందుతుందని హామీ ఇచ్చారు.

**డోన్‌కు మైనింగ్ కాలేజీ.. పేదలకు ఇళ్ల పట్టాలు:** ఇటీవల ఇన్చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో ముఖ్యమంత్రితో జరిగిన భేటీలో డోన్ ప్రాంత యువత భవిష్యత్తు కోసం నియోజకవర్గానికి మైనింగ్ కాలేజీని మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 1.5 సెంటు స్థలాన్ని ఇస్తున్నట్లు వివరించారు.

**రాజకీయ విమర్శలపై ఘాటు స్పందన:**

గ్రామాల్లో వైకాపా నాయకులు ప్రజలను భయపెడుతున్నారని, అటువంటి బెదిరింపులకు ఎవరూ లొంగాల్సిన అవసరం లేదని కోట్ల హెచ్చరించారు. "వైకాపా నాయకులు 'సై' అంటే మేము కూడా 'సై' అనడానికి సిద్ధం. వాళ్ల ప్రభుత్వం మళ్ళీ వస్తుందని వారు పగటి కలలు కంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు" అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రమేష్ రెడ్డి, ఏఈ మనోహర్ పాల్గొన్నారు.

# రాతిదూల పందెం వృషభరాజం మృతి.

**శిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని వణికెం దిన్నే గ్రామంలో శరభయ్య గారి వృషభరాజము ఆకస్మికంగా మృతి చెందినది. రాతి దూల పోటీలలో పాల్గొనే వృషభరాజము అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల గుండెపోటు ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. రాతి దూల బల ప్రదర్శన పోటీలలో అత్యంత పోరాట ప్రతిభ కనబరిచిన వృషభరాజము మృతి చెందడం పట్ల యజమాని శరభయ్య దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఇంటి వద్ద రేకుల షెడ్డులో ఉన్న వృషభరాజము మృతి చెందడం పట్ల గ్రామంలోని పలువురు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుంటూ యజమానిని ఓదార్చారు.



# మోడల్ స్కూల్ విద్యార్థుల విశేష ప్రతిభ.

## 9 మంది జేఈఈ, నీట్, ఈఎపి సెట్ ప్రభుత్వ కోచింగ్.
## ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల..

**రుద్రవరం ప్రతినిధి మార్చి 31 (నంది పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జే.డి. తహెరా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక జేఈఈ, నీట్, ఈఎపి సెట్ కోచింగ్ కి రుద్రవరం మోడల్ స్కూల్‌కు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లుప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కోచింగ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు నిర్వహించబడనుంది. ఆన్‌లైన్ పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయగా మోడల్ పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఆయన అన్నారు. 100 మంది విద్యార్థులకు ఈ ప్రత్యేక శిక్షణ మన జిల్లాలోని డోన్ కేంద్రంలో నిర్వహించబడుతోంది. ఇందులో జేఈఈ కోచింగ్‌కు 50 మంది, నీట్ కోచింగ్‌కు 50 మంది విద్యార్థులకు శిక్షణ అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, సమగ్ర స్టడీ మెటీరియల్, రోజువారీ పరీక్షలు, వారాంత పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నారు. అదేవిధంగా, ఈ కోచింగ్ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతూ, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన వసతి సౌకర్యం కల్పించబడుతుంది. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ ఈ కార్యక్రమం ద్వారా అందించబడుతోంది.

విద్యార్థుల భవిష్యత్ విజయానికి ఇది బలమైన పునాది అవుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, జే.డి. తహెరా సుల్తానా ఏ. ఏం.ఓ లు అందరికీ ,జిల్లా అధికారులు, డిప్యూటీ అధికారీ, మండల విద్యా శాఖ అధికారులు,స్కూల్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ , కమిటీ సభ్యులు, లోకల్ లీడర్స్, సంబంధిత అధికారులకు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అందరూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ ఆన్లైన్ మొదలు పెట్టడం జరిగింది, కావున 10 వ తరగతి పరీక్షలు రాస్తూ ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఆన్లైన్ ద్వారా త్వరగా అప్లై చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బడి లో చేర్పించండి.ఇంత మంచి సదవకాశం వినియోగించుకో గలరు అని అన్నారు.



# నక్కవాగులపల్లిలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక -డోన్** డోన్ మండలంలోని నక్కవాగులపల్లి గ్రామంలో చిన్నారుల సంక్షేమం కోసం నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని మంగళవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు.



**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ** అభివృద్ధి అంటే కేవలం సిమెంట్, ఇనుముతో కూడిన నిర్మాణాలు మాత్రమే కాదని, రాబోయే తరాల పిల్లల భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమే నిజమైన అభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను అందించేందుకు ఈ నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కవాగులపల్లి గ్రామంలోని ప్రతి చిన్నారికి ఉన్నత స్థాయి సేవలు అందేలా, కేంద్రానికి అవసరమైన అన్ని రకాల అదనపు సదుపాయాలను కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, వెంకటరమణ గౌడ్, శ్రీనివాసులు, సిడిపిఓ శంషాద్ బేగం స్థానిక టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# కౌలుపల్లిలో త్రాగునీటి పైపులైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి

**నందిపత్రిక -ప్యాపిలి** మండల పరిధిలోని కౌలుపల్లి గ్రామంలో ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. మంగళవారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి పైపులైన్‌ను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్లే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి తో పాటు యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఘనంగా ప్రారంభించారు.

**ప్రజల ముంగిటకే స్వచ్ఛమైన జలం** ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంఅని కలుషిత నీరు వల్ల వచ్చే వ్యాధుల నుండి ప్రజల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పైపులైన్ ప్రారంభంతో తమ నీటి కష్టాలు తీరాయంటూ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు రాఘవేంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్,స్థానిక నాయకులు 7 పాల్గొన్నారు.



# కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పదవి విరమణ పొందిన డాక్టర్ హేమనలిని ని సన్మానించిన ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు

**కర్నూలు నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జి జి హెచ్ )లో సుదీర్ఘ కాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ సి యస్ ఆర్ యం ఓ డాక్టర్ హేమనలిని ని మంగళవారం స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో మర్యాదపూర్వకముగా కలిసి అభినందించిన కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా :కె వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, బహుమతి ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఆమె శేష జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా గడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు అడ్మినిస్ట్రేషన్ నుండి డా :వెంకటరమణ , డా :శివ బాల , డా :సునీల్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# కంబగిరి స్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు





**నందిపత్రిక -ప్యాపిలి** భక్తి, ఆధ్యాత్మిక శోభతో కూడిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ వాతావరణం పండగ శోభతో కళకళలాడుతూ, భక్తుల రాకతో కొండల ప్రాంతం సందడిగా మారింది. అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి శతారి, తీర్థప్రసాదాలు అందజేయగా, అనంతరం అభిషేకం, అర్చన, మహానైవేద్యం వంటి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, సుభిక్షం, వ్యవసాయాభివృద్ధి, యువతకు మరిన్ని అవకాశాలు కలగాలని కంబగిరి స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రాంత ప్రజల భక్తి, విశ్వాసానికి కంబగిరి స్వామి ఆలయం ఆధ్యాత్మిక ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులతో ఆయన చర్చించారు. భక్తులకు అవసరమైన రోడ్డు మెరుగుదల, పార్కింగ్ సదుపాయం, త్రాగునీరు, విద్యుత్, విశ్రాంతి మండపాలు వంటి సౌకర్యాలను మరింత విస్తరించేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సౌకర్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డోన్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే చూపుతున్న శ్రద్ధ, ఆధ్యాత్మిక క్షేత్రాల పట్ల గౌరవం ప్రజల్లో విశేష ఆదరణను సంపాదించుకుంటున్నాయి. బ్రహ్మోత్సవాల వైభవం నడుమ కంబగిరి స్వామిని దర్శించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే ఈ పర్యటన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, అర్జున్ రెడ్డి, నేరేడుచర్ల వెంకటేష్, ఆలీబాబా పరమేష్,శ్రీరాములు, కాంతారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండలం దిబ్బనదొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కురువ లక్ష్మన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు.... విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గ్రామానికి వెళ్లి కురువ లక్ష్మన్న భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ సహాయం కింద రూ 25 వేలు నగదు ను కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి చేయూత



**మంత్రాలయం న్యూస్:** ఎమ్మిగనూరు నియోజకవర్గం ముగతి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన షాషా వలి మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైపీఆర్ వ్యక్తిగత కార్యదర్శి రవి మరియు మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారయణ, వీరేష్, నరసయ్య, శ్రీనివాసులు, యోహాన్ లతో కలిసి షాషా వలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ 25 వేలు నగదు ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. రాంపురం రెడ్డి సోదరులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అధైర్యం పడొద్దని నాయకులు హామి ఇచ్చారు.

# టిడిఆర్ బాండ్ల జారీ వేగవంతం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక.....** నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ (ఆర్డీపి-2) కు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక కే.ఎం. హాస్పిటల్ వద్ద విస్తరణ కొలతలు పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు, త్వరలో టిడిఆర్ బాండ్ల జారీ పూర్తి చేస్తామన్నారు. 180 ఆస్తులు ప్రభావితం అవ్వగా, 50 బాధితుల వరకు సమ్మతి పత్రాలు సమర్పించారని, మిగిలిన బాధితులు సైతం వెంటనే పత్రాలు సమర్పిస్తే టిడిఆర్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ సిటి ప్లానర్ వై.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్ మధుగోపాల్, మాజీ కార్పొరేటర్ కురుబ పరమేష్, ఇంచార్జీ మహేబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటీ స్వామిదేవస్థానం హుండీల లెక్కింపు.



**బేతంచెర్ల మార్చి31 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి అమ్మవారికి భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించడం జరిగింది.ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు, దేవాదాయ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది.4/3/2026 నుండి 31/3/2026 వరకు 27 రోజుల వరకు గాను 21 లక్షల 57 వేల 817 రూపాయలు నగదుగా,5 గ్రాముల బంగారు 340 గ్రాముల వెండి వచ్చినది.అలాగే శ్రీ స్వామివారి నిత్య అన్నదాన సత్రం హుండీ ద్వారా 21 వేల 329 రూపాయలు నగదు రూపేణా వచ్చింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమాలలో బేతంచెర్లపట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు, డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దిలేటీ సేవా సమితి సభ్యులు వాసవీ సేవా సమితి సభ్యులు మరియు అమ్మ వారిశాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....**జిల్లాలో మత్తు పదార్థాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో, కళాశాలల్లో అనే పోస్టర్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. విద్యా సంస్థల వద్ద మత్తు పదార్థాల విక్రయాలపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సు ల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి చీకటి ప్రదేశాలలో కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేసి, మంచి లైటింగ్, పెయింటింగ్ మరియు జజుఎ కెమెరాలను అమర్చాలని తద్వారా సంబంధిత ప్రమాదకరమైన ప్రాంతాలు సురక్షితమైన ప్రదేశాలుగా మారిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు అనుమానం వచ్చినట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం చేరవేయాలని ఎస్పి అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలల్లో గంజాయికి వ్యతిరేకంగా అవగాహన బోర్డులు, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయికి దూరంగా ఉండాలని మరియు సమాచారం ఉంటే 1972 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపే పెద్ద బ్యానర్లను ప్రదర్శించాలన్నారు. సమావేశంలో ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, సెట్కుర్ సీఈవో వేణుగోపాల్, డిఇఓ సుధాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్స్ తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కర్నూలు నంది పత్రిక .....** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మంగళవారం నాడు కర్నూలు కలెక్టర్ ఆఫీస్ దగ్గర గల బీసీ ఎస్టీ ఎస్సీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలను అడిగి వారికి అందుతున్న భోజనం వసతి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జడ్జి స్వయంగా పిల్లలతో కలిసి వారికి అందిస్తున్న ఆహారాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేసి పిల్లలకు పౌష్టికాహారాలుతో కూడిన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వార్డెన్ లను ఆదేశించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను హాస్టల్ రికార్డులను పరిశీలించారు.పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు.ఈ సదస్సులో హాస్టల్స్ వార్డెన్స్ రజని, శైలజ, సులోచన మరియు పిల్లలు పాల్గొన్నారు.



# పంచాయితీ నిధులు కాజేసిన గొర్వమానుపల్లె టీడీపీ మండల కన్వీనర్

## గ్రామ సర్పంచ్ బోరున విలపించడన్న సీపీఐ మండల కార్యదర్శి

**కొలిమిగుండ్ల మార్చి 31నందిపత్రిక** కొలిమిగుండ్ల మండలం గొర్వామాన్ పల్లె టిడిపి మండలకన్వీనర్ రమేశ్వర్ రెడ్డి రూ. 3లక్షల గ్రామపంచాయతీ నిధులను కాజేసినట్లు సర్పంచు బోయ రామాంజనేయులు వాపోయారని దీని పై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి సూర్యనారాయణ మంగళవారం సోషల్ మీడియా ద్వారా ఆరోపణలు చేశారు. పంచాయతీ నిధులలో సర్పంచుకు తెలియకుండా ఓటిపి చెప్పించుకుని మూడు లక్షల రూపాయలు కాజేసారని ఆరోపించారు.దుర్వినియోగం అయిన గొర్వమాన్ పల్లె గ్రామ నిధులను కాజేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సర్పంచ్ అందులో కోరినట్లు కొలిమిగుండ్ల సీపీఐ కార్యదర్శి సూర్యనారాయణ మంగళవారం తెలిపారు.

# మట్కారాయుళ్ళు అరెస్టు -- నగదు చరవాణి స్వాధీనం



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జమ్మేమరుసు వద్ద మట్కా రాస్తున్న వ్యక్తులు మాధవరం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్ఐ విజయకుమార్ తెలిపిన రచ్చుమర్రి గ్రామానికీ చెందిన మజ్జిగ నరసింహులు , పోలి వీరేష్ , అను ఇద్దరు వ్యక్తులు జమ్మేమరుసు వద్ద మట్కా రాస్తున్నారని సమాచారం రావడంతో హెడ్ కానిస్టేబుల్ వీరేష్, కానిస్టేబుల్ వీరాంజనేయులు , భాస్కర్ లు దాడులు చేసి పట్టుకున్నమన్నారు. వారి వద్ద నుండి రూ. 18,500/- రూపాయల నగదును, సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది.అంతే కాకుండ మట్కా ఆడుతున్న ప్రస్తుతం పరారీలో ఉన్న రచ్చు మర్రి గ్రామానికే చెందిన ఇంకా నలుగురిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మట్కా రాసిన లేదా ఆడినా, క్రికెట్ బెట్టింగ్, గ్యామ్లింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలోహైద్రాబాద్ ను అభివృద్ధి చేసి నష్టపోయాం

## ఆ తప్పు జరగకూడదన్నదే వైయస్ జగన్ ఆలోచన

## అమరావతి రాజధాని ప్రజల కోసం కాదు టిడిపి నాయకుల జేబులు నింపడానికే అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారం



**బనగానపల్లె మార్చి 31నందిపత్రిక** ఉమ్మడి రాష్ట్రంలో రాజధాని హైదరాబాదును అన్ని విధాల అభివృద్ధి చేసి విభజన తర్వాత ఎంతో నష్టపోయామని మళ్లీ ఆ తప్పు జరగకూడదు అన్న ఉద్దేశంతోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించారని అంతేకానీ అమరావతి రాజధాని కి ఎప్పుడు వ్యతిరేకం కాదని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మంగళవారం బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు.కార్యక్రమం లో అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,వైయస్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవి కుమార్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు డివి శేషి రెడ్డి,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూఅసెంబ్లీ లో అమరావతి తీర్మానం ఎన్నిసార్లు చేస్తారు చంద్ర బాబు?.మీరు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను ఎన్ని సార్లు మోసం చేస్తారు.అమరావతి కి వైఎస్సార్సీపీ ఎప్పుడు వ్యతిరేకం కాదు,ల్యాండ్ పులింగ్ లో భూములు కోల్పోయిన రైతులకు ముందుగా ప్లాట్లు చూపించండిఅమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులను అందుకోండి,ఇంత వరకు అమరావతిలో తాత్కాలిక కట్టడాలే కానీ శాశ్వత భవన నిర్మాణాలు లేవు అమరావతి రాజధాని ప్రజల కోసం కాదు,టీడీపీ నాయకుల జేబులు నింపుకోవడానికి మాత్రమే అమరావతి,రాజధాని కోసం ప్రభుత్వ భూమి 30,000 వేల ఎకరాలు చాలు అన్న వైఎస్సార్సీపీ పార్టీఇప్పుడు కేవలం రియల్ దందా కోసమే లక్ష ఎకరాలు సేకరిస్తున్న కూటమి ప్రభుత్వం అని అన్నారు ఉమ్మడి రాష్టంలో హైద్రాబాద్ ను నష్టపోయిన మాదిరి కాకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే వైఎస్సార్సీపీ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.



# కొలిచేవారికి కొంగు బంగారం శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి.



**జూపాడుబంగ్లా: మార్చి: 31: (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాయలసీమ జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన జాతర శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి జాతర. సుమారు నెల రోజులపాటు జరిగే ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొంటారు. జూపాడుబంగ్లా మండలం మీదుగా వెళ్తున్న కర్నూలు-గుంటూరు రహదారికి 1.50 కిలోమీటర్ల దూరంలో తర్తూరు గ్రామం ఉంది. సుమారు 735 ఏళ్ల క్రితం గ్రామంలోని ఉల్చాలా వంశానికి చెందిన రాజారెడ్డికి తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా పెబ్బేరు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రంగమ్మతో వివాహమైంది. ఏటా హోలీ పున్నమినాడు దంపతులు ఇద్దరు పుట్టినిల్లు శ్రీరంగాపురంలో జరిగే శ్రీలక్ష్మిరంగనాథస్వామి ఉత్సవాలకు వెళ్లేవారు. వేడుకల అనంతరం ఆడ బిడ్డకు పుట్టింటివారు ఒడిబియ్యం పెట్టడం ఆనవాయితీగా ఉండేది. ఆ సందర్భంగా రంగమ్మకు ఒడిబియ్యం పెట్టి పండంటి బిడ్డ పుట్టాలని ఆడబిడ్డ రూపంలో ఉన్న ఓ చెక్కబొమ్మను పెట్టేవారు. తర్తూరు వచ్చిన తర్వాత రంగమ్మ పుట్టినింటి నుంచి తెచ్చిన ఒడిబియ్యాన్ని విప్పి చూడగా అందులో ఆడరూపంలో ఉన్న బొమ్మ మగరూపంలోకి మారుతుండటంతో మెట్టినింటివారు కోడలిని మందలించేవారు. ఒడిబియ్యంలోని మగరూపంలో ఉన్న చెక్కబొమ్మను పారవేసేవారు. దీంతో వారి వంశస్తులు ఎవ్వరో ఒకరు చనిపోతుండటంతో పాటు అనారోగ్యాల బారిన పడుతుండేవారు. ఇలా మూడు, నాలుగు పర్యాయాలు జరగడంతో కోపంతో వారు చెక్కబొమ్మను పశువుల గాడిలోకి విసిరివేయటంతో రంగనాథస్వామి పూనకం వచ్చి తాను శ్రీరంగనాథస్వామినని తెలిపారు. తాను తర్తూరులోనే కొలువుంటానని, తనకు ఏటా జాతర నిర్వహిస్తే అష్టశ్వర్యాలు ప్రసాదించటంతో పాటు పాడిపంటలు వృద్ధిచెందేలా చేయటంతో పాటు వంశాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశీర్వదించాడు. అప్పటి నుంచి ఉల్ఫా వంశస్తులు స్వామివారు కొలువుదీరిన ఇంటితోపాటు 60 ఎకరాల పొలాన్ని స్వామివారికి దారాధత్తం చేసి ఏటా జాతర నిర్వహించేవారు.

**కల్యాణం శ్రీరంగాపురంలో..** శ్రీలక్ష్మీరంగనాథునికి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించి అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తున్నప్పటికీ కల్యాణం ఇక్కడ నిర్వహించకపోవటం గమనార్హం. శ్రీలక్ష్మీరంగనాథస్వామి తెలంగాణలోని శ్రీరంగాపురం నుంచి హోలీపౌర్ణమి అనంతరం నంద్యాల జిల్లాలోని తర్తూరు గ్రామానికి చేరుకుంటాడు. ఇక్కడ స్వామివారిని పెళ్లికుమారునిగా ముస్తాబు చేసి పదిరోజులపాటు పలురకాల వాహనాలపై ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. తర్తూరులో పెళ్లి కుమారుడైన స్వామివారం నెల్లూరు జిల్లాలోని శ్రీరంగాపురం వెళ్లి అక్కడ శ్రీలక్ష్మీదేవి అమ్మవారితో కల్యాణం జరిపించుకుంటారని పూర్వికులు పేర్కొంటున్నారు.

**ఏప్రిల్ 2,న రథోత్సవం** కొలిచిన వారికి కొంగుబంగారమై శ్రీలక్ష్మీరంగనాథస్వామి తర్తూరు గ్రామంలో దేదీప్యమానంగా విరాజిల్లుతున్నాడు. భక్తులతోపాటు అన్నదాతలకు ఆరాధ్యదైవమై వెలుగొందుతూ పాడిపంటలు వృద్ధిచెందేలా అన్నదాతలను ఆశీర్వదిస్తున్న రంగనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు 26 గురువారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 4 శనివారం వరకు కొనసాగనున్నాయి. ఏప్రిల్ 2న స్వామి వారి రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే తర్తూరు జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరుంది. ఈ జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని నలుమూల ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు.

**ఆర్టీసీ బస్సు సౌకర్యం..** రాష్ట్రంలో ఎంతో పేరొందిన తర్తూరు శ్రీ లక్ష్మీరంగనాథుని జాతర గురువారం సాయంత్రం నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే జాతరలో బొమ్మల దుకాణాలు, గాజుల అంగళ్లు, కుంకుమ, కాస్మోటిక్ అంగళ్లు ఏర్పాటు చేశారు. చిన్నారుల కోసం రంగులరాట్నాలు, ఊయలలు, రైలుబండీలు సర్వం సిద్ధమయ్యాయి. జాతరలో మటన్, చికెన్ చీకులకు ఎంతో ఆదరణ ఉంటుంది. వీటి రుచిని ఆస్వాదించేందుకు వివిధ ప్రాంతాల నుంచి జాతరకు తరలివస్తారు. నందికొట్కూరు ఆర్టీసి డిపో నుంచి జాతరకు ప్రతి అరగంటకో బస్సు నడుపనున్నారు. అలాగే జూపాడుబంగ్లా, నందికొట్కూరు, మండ్లెం ప్రాంతాల నుంచి ఆటోలు అందుబాటులో ఉన్నాయి.



# కొత్తపల్లె గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, తాతిరెడ్డి తులసిరెడ్డి







## సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులకు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ఘన సన్మానం

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 31 ( నంది పత్రిక )** నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి గారితో కలిసి ఈ పనులను ప్రారంభించారు. కొత్తపల్లె గ్రామ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-2 భవనాన్ని మంత్రి ఫరూక్, తులసిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను ప్రజల గుమ్మం వద్దకే తీసుకువచ్చామని . సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, గ్రామంలోనే అన్ని రకాల సేవలు అందేలా నూతన సచివాలయ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని తెలిపారు . గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా నిధులు కేటాయిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కొత్తపల్లె గ్రామంలో సి.సి. రోడ్ల నిర్మాణం ద్వారా రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని . రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . కులమతాలకు అతీతంగా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకమైన పాలన అందిస్తున్నామని . అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి సహకారంతో కొత్తపల్లె గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని. నేడు ప్రారంభించుకున్న సచివాలయం 2 మరియు సి.సి. రోడ్లు గ్రామ ముఖచిత్రాన్ని మారుస్తాయని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న పనుల కోసం పట్టణాలకు వెళ్లకుండా, తమ గ్రామంలోనే ఉన్న సచివాలయాల ద్వారా వేగంగా, పారదర్శకంగా సేవలు పొందాలని . ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేలా చూడటంలో సచివాలయాల పాత్ర కీలకం పోషిస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో సి.సి. రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయని. మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఈ భవనాలను, రోడ్లను ప్రజలు కాపాడుకోవాలని . అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులను మంజూరు చేయించి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు పార్టీ వెంట ఉండి పార్టీ నే నమ్ముకుని ఉన్న టిడిపి సీనియర్ 30 నాయకులకు ఘనంగా మంత్రి ఫరూక్ గారి చేతుల మీదగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి , శేఖర్ రెడ్డి, మనీష్ రెడ్డి, సర్పంచ్ నారాయణ, ధనుంజయ గౌడ్, నక్క చిన్నయ్య, కాంట్రాక్టర్ దక్షిణరెడ్డి, ఈశ్వరయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో సుగుణ శ్రీ, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, మండ్ల గుర్రప్ప, చలం బాబు, నాగేశ్వరరావు, నందం బాబురావు, డిపో గఫార్, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# దేశ రక్షణలో తొలి అడుగు ఎన్.సి.సి

విద్యార్థులు క్రమశిక్షణతో దేశభక్తిని అలవర్చుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని దేశ రక్షణలో తొలి అడుగు ఎన్.సి.సి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆలేరు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో విద్యార్థులకు 2026-27 సంవత్సరానికి గాను మంగళవారం పదో ఎన్సిసి వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత నాయకత్వం లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేసేందుకు ఎన్.సి.సి ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం పరుచుకుంటే విద్యార్థులు భావి జీవితం బంగారు బాట అవుతుందని, ఎన్.సి.సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఇంకా ఎన్నో విషయాలు అలవాడు తాయని, దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తానని నమ్మకం పెరుగుతుందని, మన్న దేశం కోసం పనిచేయాలని ఆలోచన కలుగుతుందని తెలిపారు. ఏ ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ, సమైక్యత, సామాజిక బాధ్యత నాయకత్వం లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేసేందుకు ఎన్.సి.సి సీఏ ఉపయోగపడుతుందని, ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటే విద్యార్థులు బావి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి బెటాలియన్ వరంగల్ అధికారులు ఇన్స్పెక్టర్ అజీమ్ అలీ, అవల్దార్ ఉద్ధవ్, తాన్ శెట్టి, ఉపాధ్యాయ బృందం, క్యాండెట్లు వినయ్, మనోజ్, సంజయ్, రిత్విక్, వరుణ్, రేచల్, ఏ.భార్గవి భవాని తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఆర్థికాభివృద్ధికి శాఖల వారీ బడ్జెట్ కేటాయింపులను సమర్థవంతంగా వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరంబ్యూరో చీఫ్ మార్చి 31నంది పత్రిక** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఇతర రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా తలసరి ఆదాయం పెంపు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు.

భీమవరంలోని జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో రాష్ట్ర బడ్జెట్ 202627 కేటాయింపులపై మంగళవారం "బడ్జెట్ ఔట్‌రీచ్" సమీక్ష సమావేశం ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో రాష్ట్రంలో శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఆదాయం-వ్యయాలు మరియు ఇతర ఆర్థిక అంశాలపై జిల్లా కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలు ప్రధాన ఆదాయ వనరులని పేర్కొన్నారు. అయితే వీటికి పరిమితం కాకుండా ఇతర రంగాల విస్తరణపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఆక్వా సాగులో రొయ్యలకు వైరస్ సోకినప్పుడు రైతులు సంబంధిత అధికారులను సంప్రదించకుండా ఎరువుల డీలర్ల సూచనలతో మందులు వాడటం వల్ల నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు సరైన అవగాహన కల్పించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్ "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్య సాధనకు కీలకమని పేర్కొన్నారు. మండల, నియోజకవర్గ స్థాయి అధికారులకు బడ్జెట్ అంచనాలపై స్పష్టత ఉండాలని, ముందస్తు ప్రణాళికలతో ఖర్చులను నిర్ణయించాలని సూచించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలని తెలిపారు. ఆక్వా రంగం, ముఖ్యంగా చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి, జిల్లా ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని, ఉద్యానవన పంటలు లాభసాటిగా మారుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాను రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అధికారి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లక్ష్యాలతో అనుసంధానమైన గ్రామీణ ఉపాధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించే విధంగా పనులను గుర్తించి అమలు చేయాలని, చేపట్టిన పనులు నాణ్యతతో చిరస్థాయిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యాటక అభివృద్ధి ద్వారా ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ 202627లో "సూపర్ సిక్స్" పథకాలైన ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీ శక్తి, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార భరోసా వంటి పథకాలకు ప్రాధాన్యత కల్పించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, సిపిఓ కె.శివ పార్వతి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామా పీడీ డా.కే.సి.హెచ్. అప్పారావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఏవి సూరిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.అరుణ కుమారి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, ఐసీడీఎస్ పీడీ డి.లక్ష్మి, డిఎస్ఓ ఎన్.సరోజ, గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఏప్రిల్ 1న 2.22 లక్షల మంది లబ్ధిదారులకు రూ.96.44 కోట్ల సామాజిక పించన్ల పంపిణీ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 31నంది పత్రిక** జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా ఏప్రిల్ 1వ తేదీన విస్తృత స్థాయిలో పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొత్తం 2,22,354 మంది లబ్ధిదారులకు రూ.96.44 కోట్ల విలువైన సామాజిక పింఛన్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద ప్రతినెల మాదిరిగానే ఈసారి కూడా పింఛన్లను సమయానికి అందించేందుకు సచివాలయం సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ ఉదయం నుంచే సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందజేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.96,45,02,500 నిధులను పంపిణీకి సిద్ధం చేసి, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంతో పింఛన్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. పంపిణీ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రతి లబ్ధిదారునికి పింఛన్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఏసీబీ వలలో హెడ్ కానిస్టేబుల్

## రూ.15 వేలు లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన వైనం ఏసిబి డి.ఎస్.పి సోమన్న

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 31 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోకిల కోటేశ్వరరావు మంగళవారం రూ.15వేలు లంచం తీసుకుంటు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న విలేకరులతో మాట్లాడుతూ కమ్మరి రఘునాథ చారి, మరియు అతని సోదరుడిపై ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో 22/26 సెక్షన్ కింద రాయితో కొట్టారని కేసు నమోదయిందన్నారు. ఈ కేసుకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్ కోటి తనకు డబ్బులు ఇవ్వకపోతే రిమాండ్ కి పంపుతామని బెదిరించడంతో బాధితుడు తమను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ కేసులో మొత్తం 35,000 బాధితులను డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ముందుగా రూ.20 వేలు డబ్బు చెల్లించిన అనంతరం బాధితుడు తమకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో తాము పథకం పన్నీ బాధితుడు కమ్మరి రఘునాథ చారి 15 వేల రూపాయలు కోటికి ఇస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. కోటిని అదుపులోకి తీసుకున్నామని ఇంకా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.



# గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు సమిష్టి చర్యలు అవసరం



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 31 నంది పత్రిక** జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజా సానుకూల స్పందనలో జిల్లా 76.4%తో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. మంగళవారం భీమవరంలోని కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్ సి ఓ ఆర్ డి జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో గంజాయి సాగు నియంత్రణ, రవాణా, అమ్మకం, వినియోగం, ప్రజల్లో అవగాహన, మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి వైద్య సహాయం మరియు పునరావాసం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తుందని, వ్యక్తులను తీవ్రమైన అనారోగ్యానికి గురిచేస్తుందని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వినియోగం గుర్తించినట్లయితే, వాటి మూలాలను కనుగొని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత మాదకద్రవ్యాలు అమ్మకం, ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం దుకాణాలలో 16 సంవత్సరాలలోపు బాలలకు మద్యం విక్రయించరాదని స్పష్టం చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ 2026 మార్చి నెలాఖరు వరకు



నుప్స్ ఎన్.డి .పి.ఎస్ యాక్ట్ కింద 2 కేసులు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సుమారు రూ.56 వేల విలువైన 1.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో 315 కాలేజీల వద్ద, 689 బహిరంగ ప్రదేశాల్లో, 58 గ్రామాల్లో సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. గోడపత్రికలు, హోర్డింగ్స్ ద్వారా కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి ఆర్.వి.ప్రసాద్ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు, తాడేపల్లిగూడెం డీఎస్పీ డి. విశ్వనాథ్, పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ కాలుష్యానికి వ్యతిరేకంగా రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద రైతు పోరాటం

**కొలిమిగుండ్ల మార్చి 31 కంది పత్రిక** సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర జరిగే రైతుల పోరాటానికి ప్రజా సంఘ నాయకులు రైతులు మద్దతు తెలపాలని కొలిమిగుండ్ల సిపిఐ కార్యదర్శి సూర్యనారాయణ పిలుపునిచ్చారు మంగళవారము ఆయన మాట్లాడుతూ . రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల రైతుల పొలాలు దెబ్బతింటున్నాయని అందుకోసమే రైతుల పక్షాన సిపిఐ పోరాడుతున్నదని ప్రతి ఒక్కరూ రైతులకు న్యాయం జరిగే విధంగా ఈ ఈ ఉద్యమానికి కలిసి రావాలని సిపిఐ మండల కార్యదర్శి సూర్యనారాయణ పిలుపునిచ్చారు

**రైతుల ఉద్యమానికి మద్దతుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య రాక** ఫ్యాక్టరీ వల్ల వెలువడే కాలుష్యం వలన రైతుల పంట పొలాలు దెబ్బతింటున్నాయని అయితే ఫ్యాక్టరీ రైతులకు కాలుష్యం వల్ల నష్టపరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తూన్న రామోకో సిమెంట్ ఫ్యాక్టరీయాజమాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకునేలా పోరాటం ఉంటుందన్నారు. రైతులకు న్యాయం జరగాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఈ ధర్నా కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

### సిసి రోడ్లు, సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు సేవ కేంద్రం నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.



**నందికొట్కూరు మార్చి 31( నంది పత్రిక)** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగానే అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందనీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారము నందికొట్కూరు మండలం కోనేటమ్మ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, మరియు నూతనంగా గ్రామ సచివాలయం 43 లక్షల 60 వేలు రూపాయలు, హెల్త్ సెంటర్ 23 లక్షల 94 వేలు రూపాయలు, రైతు సేవా కేంద్రం 23 లక్షల 94 వేల రూపాయలు తో నిర్మించిన భవనాలను సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై సిసి రోడ్లు మరియు నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వడ్డమాను గ్రామంలో రెండు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ మరియు 30 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, వడ్డమాను సర్పంచ్ రామ చంద్రుడు, సత్యంరెడ్డి , నాగేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, ప్రకాశం, దిలీప్ కుమార్ నాయుడు, వెంకట రాముడు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విద్యావేత్తకు ఘన సన్మానం



**కేసముద్రం, మార్చి 31(నంది పత్రిక):** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందంతో కలిసి మంగళవారం ఎన్నో సంవత్సరాలుగా విద్యారంగంలో తన సేవలను అందిస్తున్న ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త, శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ను పాఠశాల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ కష్టపడి చదివి, పేద పిల్లలకు సహాయం చేసే విధంగా విద్యా సంస్థను ఏర్పరిచి 23 ఏళ్ల నుండి వందల మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఆదర్శప్రాయంగా నిలిచిన యాకాంతం గౌడ్ సేవలు చాలా గొప్పవని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న ఏకాంతం గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్.మైసయ్య, డాక్టర్ రమేష్ నాయక్, ప్రవీణ్ కుమార్, మంజుల, సలీం, రాజు, యాదగిరి, రవి, రమాదేవి, మున్నీ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గురప్పగారిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహణ



**పోరుమామిళ్ల, మార్చి 31 (నంది పత్రిక ):** బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో, పశుసంవర్ధక శాఖ సహకారంతో పోరుమామిళ్ల మండలంలోని గురప్పగారిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వ్యవసాయ మార్కెట్ శాఖ గ్రాంట్ నిధులతో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం కలిగింది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి శిబిరాలు కీలకమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డీడీ శ్రీనివాసులు రెడ్డి, ఏడి చంద్రశేఖర్, స్థానిక పశువైద్య అధికారి బండి శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శెటమ్ ప్రతాప్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ మురళి, గురప్ప స్వామి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మండల టీడీపీ సీనియర్ నాయకుడు తిరుమలశెట్టి సుబ్బారాయుడు తదితర నాయకులు, అధికారులు, వైద్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కేసముద్రం, మార్చి 31(నంది పత్రిక):** మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన డీలర్ సింగారపు శారద భర్త సురేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో ఉమ్మడి కేసముద్రం మండలానికి చెందిన రేషన్ డీలర్లు శారద కుటుంబాన్ని పరామర్శించి, సంఘం ద్వారా రూ.20 వేల 500 ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మహమ్మద్ అలీ, సట్ల రజిత శ్రీనివాస్, కోశాధికారి పి.వెంకట్రావు, గంధసిరి వెంకన్న, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంకేపల్లిలో శ్రీ మల్లన్న విగ్రహ ప్రతిష్ట ఘనంగా

సంకేపల్లి గ్రామంలో శ్రీ మల్లన్న దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మంగళ, బుధ, గురువారాల్లో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు అందరూ ఏకమై ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో కమిటీ అధ్యక్షుడు ఎస్. శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఎం. గోవర్ధన్, జాయింట్ సెక్రటరీ ఎం. కృష్ణ, జనరల్ సెక్రటరీ ఎం. చంద్రశేఖర్, ట్రెజరర్ యూ. శ్రీశైలం, కమిటీ సభ్యులు రామచంద్రి, బాగయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# తర్తూరు జాతరకు ప్రతిష్ట పోలీస్ బందోబస్తు. డి.ఎస్.పి

### జాతరలో పోలీసులు ప్రత్యేక నిఘా. సీఐ



**జూపాడుబంగ్లా: మార్చి: 31: (నంది పత్రిక )** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతిష్ట పోలీసు బందోబస్తు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని ఆత్మకూర్ డిఎస్పి ఆర్ఆర్ నాయక్ గ్రామసభలో పేర్కొన్నారు. మంగళవారం జూపాడుబంగ్లా ఎస్ఐ. కే. మల్లికార్జున ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఆర్ ఆర్ నాయక్, రూలర్ సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆలయ సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. జాతర ప్రాంతంలో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యముగా శ్రీ శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ నెంబర్లు దేవస్థానం కమిటీ నెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు పోలీస్ డిపార్ట్మెంట్కు జాతరకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయ వలసిందిగా కోరారు. రెవిన్యూ, వైద్య సిబ్బంది అధికారులతో పోలీసు యంత్రాంగం సమన్వయం చేసుకుంటూ భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శ్రీ శ్రీ రంగనాథ స్వామి తిరుణాలకు వేలాదిగా భక్తులు జాతర కు తరలివస్తారని పోలీసు అధికారులు ప్రతిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, టిడిపి నాయకుడు రమణారెడ్డి, ఈవో సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి రాముడు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్, మార్చి 31(నంది పత్రిక):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకు పైగా పూర్తై 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు 2023 డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన,



మరమ్మత్తు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు

అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదనరాజు, మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన మాజీ ఎమ్మెల్యే కాదు సామాన్యుడే

### పార్టీ అనుచరుడి ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే

**సంజామల మార్చి 31నందిపత్రిక** అయన బనగానపల్లె నిజకవర్గానికి రెండు దఫాలుగా ఎమ్మెల్యే గా ఎన్నికై ప్రజా సేవ చేశారు. అయితే ఆయనలో ఎటువంటి బేధాలు గాని తేడాలు గాని, ఇగో ఇజం గాని కన్పించవు. ఆయనే మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సామాన్యుడు పిలిచినా వారి దగ్గరకు వెళ్లి పలకరించే వ్యక్తిత్వం ఆయనది ఈ కోవలో మంగళవారం సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త బాలమద్ది ఆహ్వానం మేరకు విందు కార్యక్రమానికి హాజరై వారి ఆతీద్యాన్ని స్వీకరించారు. పాల్గొన్న డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,సన్నల జనార్దన్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి,అంబటి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ





## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం.

**మహబూబాబాద్, మార్చి 31(నంది పత్రిక):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డు సభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే తరహాలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, మంత్రుల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వివరిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామ సభలను నిర్వహించి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల నిర్బహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, సి.పి.ఓ శ్రీనివాస రావు, జిల్లా వైద్యాధికారి డా.బి.రవి రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, వ్యవసాయ అధికారి సరిత, పంచాయతీ అధికారి హరిప్రసాద్, విద్యాదికారి రాజేశ్వర్, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లిలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

## నేతల సమక్షంలో కార్యక్రమం



**కలసపాడు మార్చి 31 (నంది పత్రిక):** బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలం చింతలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఘనంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఈ పనులు స్థానిక ప్రజలకు సౌకర్యాలను మెరుగుపరుస్తాయని నాయకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు పాల్గొన్నారు. వారితో పాటు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.



# గరుడ వాహనంపై సీతారామలక్ష్మణులు





**ఒంటిమిట్ట,బ్యూరో చీఫ్ మార్చి 31నంది పత్రిక** రామనామంతో మార్మోగిన ఒంటిమిట్ట గరుడసేవ ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి వాహనసేవ వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, శివప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పరిశ్రమలకు ఊతం – రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం

## 12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, మార్చి31(నంది పత్రిక):–** ఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19లిడిఐపిఆర్ఓ, నంద్యాల ద్వారా జారీలి ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నెడ్ క్యాప్ తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్‌స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం ఎంఎస్ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్‌లైన్ రిపోర్టులు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# వచ్చే మూడు నెలలకు ఒకేసారి సన్నబియ్యం పంపిణీ

### చీఫ్ రేషనింగ్ అధికారి, రాజిరెడ్డి

### కార్డుదారులు డీలర్లకు పూర్తిగా సహకరించాలి

### కార్డుదారులు ఈ - కేవైసీ చేయించుకోవాలి

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31** హైదరాబాద్ జిల్లాలో గల ఆహార భద్రతా కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా, (03) నెలలకు గాను (ఏప్రిల్, మే, జూన్ 2026) ఒకసారి సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరగుతున్నదని చీఫ్ రేషనింగ్ అధికారి, రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా యందు మొత్తం 8,40,345 ఆహార భద్రతా కార్డులు ఉన్నాయని, అందులో నమోదైన 32,24,284 మందికి మొత్తం 59,510.604 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో గల ఆహార భద్రతా కార్డుదారులందరూ తమకు అందుబాటులో ఉన్న చౌక ధర దుకాణాల యందు సరుకులను (నిత్యావసర సరుకులు/సన్నబియ్యం) సమాయానికి అనుకూలంగా తీసుకుంటూ, డీలర్స్ లకు పూర్తిగా సహకరించి, బియ్యాన్ని తీసుకోవలసినదిగా కోరారు. అలాగే ఈ – కేవైసీ చేసుకోనివారు, తప్పనిసరిగా చేయించుకోగలరని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, మూడు (03) నెలల కాలానికి అవసరమైన బియ్యం కేటాయింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. బియ్యం (ఎఫ్ ఎస్ సి కార్డులు) వ్యక్తికి 6 కిలోల చొప్పున– మొత్తం అవసరం: 59,510.604 మెట్రిక్ టన్నులు
2. బియ్యం (ఏ ఎఫ్ ఎస్ సి కార్డులు), ప్రతి కార్డుకు 35 కిలోల చొప్పున
3. బియ్యం (ఏ ఏ పి కార్డులు) ప్రతి కార్డుకు 10 కిలోల చొప్పున– గోధుమలు: ప్రతి కార్డుకు 5 కిలోల చొప్పున– మొత్తం అవసరం: 2,393.825 మెట్రిక్ టన్నులు
4. చక్కెర (ఏ ఎఫ్ ఎస్ సి కార్డులు)ప్రతి కార్డుకు 1 కిలో చొప్పున (మొత్తం 28,274 కార్డులు)– మొత్తం అవసరం: 28.274 మెట్రిక్ టన్నులు కావున కార్డుదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటన తెలిపారు.

# కరీంనగర్ జిల్లా హత్య కేసులో 15 మందికి జీవిత ఖైదు

ఒక వ్యక్తి హత్య కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ తీర్పు వెలువరించారు. మరో నిందితుడు మైనర్ కావడంతో అతడిపై బాలనేరస్థుల న్యాయస్థానంలో విచారణకు అనుమతించింది. చేపలు పట్టే విషయంలో ఏడేళ్ల క్రితం జరిగిన ఘర్షణ హత్యకు దారితీసింది.

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతి గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చెరువుల వివాదంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు అతడిని హత్య చేశారు. రాళ్లతో దాడి చేసి, కండువాను మెడకు బిగించి హతమార్చారు. ఈ ఘటన 2019 ఏప్రిల్ 19న జరిగింది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం 15 మంది నిందితులకు జీవితఖైదుతో పాటు రూ.1,500 చొప్పున జరిమానా విధించింది.

# జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**రహదారి ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదు**
**జాతీయ రహదారిపై ఆక్రమణలు, అనధికార కట్టడాలు తొలగించాలి**
**బస్సులు వంటి భారీ వాహనాల ఫిట్నెస్ పరిశీలించాలి**
**బస్సులలో అగ్నిప్రమాదాల నివారణకు భద్రతా ఏర్పాట్లు ఉండాలి**
**జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ, దెందులూరు ఎమ్మెల్యే తో కలిసి అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్ష**

ఏలూరు,బ్యూరో చీఫ్ మార్చి , 31 నంది పత్రిక : జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా సంభవించే (బ్లాక్ స్పాట్స్) ప్రదేశాలలో ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లతో కలిసి రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి ప్రమాదాల కారణంగా జిల్లాలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ వాహనం ఫిట్నెస్ తో ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్ మాత్రమే వాహనం నడిపేలా చూడాలని, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాతీయ రహదారిపై పటిష్టమైన నిఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు, డ్రైవర్, యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. బస్సులలో అగ్నిప్రమాద నివారణకు భద్రతా ఏర్పాట్లు ఉండేలా పరిశీలించాలన్నారు.. వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం, సెల్ఫోన్లు ఉపయోగిస్తూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగు, రాంగు రూటు డ్రైవింగు, రోడ్ల మలుపు ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని వీటి నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా పాఠశాల, కళాశాలలు విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా అధిక వెలుగు కలిగిన ఎల్ఈడి లైట్లు వినియోగం కారణంగా ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా అధిక వెలుగు ప్రసరించే ఎల్ఈడి లైట్లు వినియోగించే వారిపై కేసులు నమోదుచేయడంతోపాటు వాటిని అమర్చే షాపు యజమానులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై అనధికార కట్టడాలు, ఆక్రమణల ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు ఫిట్నెస్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేయడంతోపాటు, వాహన యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాద సమయంలో క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనాలు సిద్ధంగా ఉండేలా 108 వాహనాల సిబ్బందితో సమన్వయము చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రాలకు అధిక శబ్దాలతో కూడిన సైలెన్సర్లు వినియోగించేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు.. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో జాతీయ రహదారి అలైన్మెంట్ సక్రమంగా లేని కారణంగా కొన్ని చోట్ల రోడ్డు కృంగిపోయి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి నిర్మాణాన్ని సరిచేయాలని కోరారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారిలో దెందులూరు-గుండుగొలను మధ్య సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేయలేదని, సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారిలో డివైడర్లలో చెట్లు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత రహదారి నిర్వహణ సంస్థదని , కానీ నిర్వహణ పనులు చేపట్టడంలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి నిర్వహణ పనులను సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ వారి పట్టించుకోవడంలేదని , జాతీయ రహదారి నిర్వహణ పనులు సక్రమంగా సాగేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఉప రవాణా కమీషనర్ కరీమ్ మాట్లాడుతూ . రహదారి ప్రమాదం కారణంగా క్షతగాత్రులకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆసుపత్రులలో రూ. 1. 50 ల వరకు కాష్ లెస్ ట్రీట్మెంట్ కు అవకాశం ఉందని,ప్రమాదం జరిగిన 72 గంటలలోగా తెలియజేయాల్సి ఉంటుందని చెప్పారు..ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ రమేష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా. శోభా, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటరావు, జాతీయ రహదారి సంస్థ అధికారులు, పోలీసు, రవాణా శాఖాధికారులు పాల్గొన్నారు.--




## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకే ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు.

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్.**



మహబూబాబాద్, మార్చి 31(నంది పత్రిక):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర బజార్ లోని పద్మశాలీ కమ్యూనిటీ హాల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ వైద్యుల సేవల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించి, శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్, స్థానిక కార్పొరేటర్ గద్దె నీరాజరాణి, తహసీల్దార్, ప్రోగ్రాం అధికారి సారంగం, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కామాంధుడి బారి నుంచి చిన్నారిని కాపాడిన హైదరాబాద్ పోలీసులు

హైదరాబాద్‌లో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడుతున్న ఆమె కజిన్‌ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అరెస్ట్ చేసింది. బాలికను రక్షించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయెల్ మంగళవారం తెలిపారు. చిన్నారులపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కేసులో 19 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఆమె ప్రకటించారు. టీజీసీఎస్‌బీ పరిధిలోని చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌కు (సీపీయూ) చెందిన టిప్‌లైన్ ద్వారా అందిన ఆధారాలను విశ్లేషించగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ అఘాయిత్యం గురించి బాలిక తల్లిదండ్రులకు తెలిసి ఉండకపోవచ్చని కూడా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. నిందితుడిని గోల్కొండ, ఛోటా బజార్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫహాద్ (19)గా గుర్తించారు. అతను డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు టిప్‌లైన్‌లో షేర్ అయిన వీడియోను క్షుణ్ణంగా పరిశీలించిన టీజీసీఎస్‌బీ అధికారులు నిందితుడిని గుర్తించారు. అతడిని ప్రశ్నించగా, తన నేరాన్ని అంగీకరించాడు. బాధితురాలి ఇంటికి తరచూ వెళ్లే ఫహాద్, ఆ చిన్నారిని ఇంటి టెర్రస్‌పైకి తీసుకెళ్లి ఈ దారుణానికి పాల్పడేవాడని విచారణలో తేలింది. నిందితుడు ఉపయోగించిన ఎలక్ట్రానిక్ పరికరాన్ని స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ కోసం డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపించారు. ఈ ఘటనపై శిఖా గోయెల్ స్పందిస్తూ, “ఈ ఏడాది మైనర్ బాలికలను రక్షించడం ఇది రెండోసారి. రెండు ఘటనల్లోనూ నిందితులు బాధితులకు అత్యంత సన్నిహితులే కావడం బాధాకరం. ప్రస్తుత కేసులో, నిందితుడు స్వయంగా బాధితురాలి కజిన్ బ్రదర్. ఆ చిన్నారి అమాయకంగా అతడిని ‘భయ్యా‘ అని పిలుస్తుంది,“ అని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై ఐటీ చట్టంలోని సెక్షన్ 67-బి, పోక్సో చట్టంలోని సెక్షన్లు 3, 4, 15 కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. రక్షించిన చిన్నారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని, ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని డైరెక్టర్ తెలిపారు

# చేనేతలకు ‘పవర్’ గిఫ్ట్....

**రేపటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు...**
**ఏడాదికి రూ.150 కోట్లుయి ఖర్చు చేయనున్న ప్రభుత్వం.. 1,04,488 చేనేత కుటుంబాలకు లబ్ధి...**
**ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం...**
**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

కొత్త పేట బ్యూరో చీఫ్ మార్చి 31 నంది పత్రిక ఉచిత విద్యుత్ తో నేతన్నల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రేపటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి వస్తుందని, ఈ పథకం కింద మగ్గాలకు నెలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని సుమారు 1,04,488 చేనేత కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని వెల్లడించారు.చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనున్నదని పేర్కొన్నారు. ఇది చేనేత కార్మికులపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని, ఈ ఉచిత విద్యుత్ పథకం కూడా అందులో భాగమని ఎమ్మెల్యే తెలిపారు.చేనేత కార్మికులు

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.



# రైతుల మేలుకోసం మార్కెట్ కమిటీలు కృషి చేయాలి...

**సమర్ధవంతమైన నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం...**
**అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది...**
**కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

కొత్త పేట బ్యూరో చీఫ్ మార్చి 31 నంది పత్రిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి అన్ని విధాలా మేలు చేయడానికి కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు.ముందుగా రావులపాలెం పార్టీ కార్యాలయం నుండి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ రావులపాలెం సెంటర్ లో ఉన్న కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ గా ఎం కె ఆర్ ఫంక్షన్ కి చేరుకున్నారు.అనంతరం ఎం కె ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో అయన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర బీసీ కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి,అనపర్తి తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, గ్రంధాలయ చైర్మన్ సాయిబాబు,రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, డీసీఎంస్ చైర్మన్ పిచ్చేట్టి చంద్రమౌళి, రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రిషి,కె వి సత్యనారాయణ రెడ్డి, పాలూరి సత్యానందం తదితరులతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా రంజకమైన పాలన అందిస్తుందన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. సమర్ధవంతమైన నాయకులకు, పనిచేసే నాయకులకు, ప్రజల్లో ఉండే నాయకులకు ఎన్డీఏ కూటమి తరపున కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులుగా అవకాశం ఇవ్వడం శుభపరిణామమన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే మూడవ అతిపెద్ద గ్రామమైన వానపల్లికి నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన పల్లి మంగాదేవి సర్పంచ్ గా ఒకసారి, ఆమె భర్త భీమారావు సర్పంచ్ గా రెండుసార్లు పనిచేసి ఆ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఒకనాడు వెనుకబడిన గ్రామంగా ఉన్న వానపల్లిని ముఖ్యమంత్రి సైతం వచ్చి అభినందించేలా వారు అభివృద్ధి చేశారన్నారు.ఇక కొత్తపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కంఠంశెట్టి శ్రీనివాసరావు సుదీర్ఘంగా తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ గా, కొత్తపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా అనేక సేవలు అందించారని అటువంటి నాయకునికి అవకాశం ఇవ్వడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు దక్కిన గౌరవంగా ఎమ్మెల్యే అభివర్ణించారు. వ్యవసాయం, రైతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో 10 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తుందన్నారు. వ్యవసాయ వృద్ధి రేటు 15శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించడం, బిందు సేద్యం, గిట్టుబాటు ధరలు,ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాల్లో పెనుమార్పులు తీసుకొస్తున్నారన్నారు. తన హయంలోనే రావులపాలెం మార్కెట్ యార్డు నిర్మాణం జరిగిందన్నారు.అరటి, కొబ్బరి పంటల ఉప ఉత్పత్తులపై సైతం దృష్టి సారించాలన్నారు. అరటి వ్యర్థాలతో ఉత్పత్తులు తయారు చేయడానికి ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దేవరపల్లి లో బనానా ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటుకు రెండు ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రైతన్నల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**బీసీ వర్గాలు ఐక్యతతో ముందుకు సాగాలి**

**మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే**

హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు మార్గదర్శకులుగా నిలుస్తారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్క్ వద్ద ఏప్రిల్ 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదిగా ప్రారంభించుకునే మహాత్మా జ్యోతిబాపూలే,సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతి పనులను మంత్రి కొండా సురేఖ, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, బీసీ సంఘాల సభ్యులతో కలిసి మంత్రి పనులను పరిశీలించి ప్రసంగించారు. అనంతరం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి 11వ తేదీ పూలే విగ్రహావిష్కరణ ప్రారంభం పై ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే అందించిన మహనీయ సేవలు వెలకట్టలేమని అన్నారు. అధికారులు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులను వేగవంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిర్దేశించిన విధంగా పనులను రెండు రోజుల ముందే పనులు పూర్తి ప్రారంభానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చే అతిధులకు సభ ప్రాంగణం లో ఎవరికి ఇబ్బందులు కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యాంక్ బండ్ పై మహాత్మాజ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలు పెట్టుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రులు, ఎమ్మెల్సీలు శాసనసభ్యులు బీసీ సంఘం నాయకులు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ మైనార్టీ ల ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిందని ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా మార్చుకున్నామని తెలిపారు. జ్యోతిబాపులే సామాజిక న్యాయం కోసం ఎన్నో పోరాటాలు చేశారని, సావిత్రి బాయి పూలే ప్రతి మహిళ చదువుకోవడం కోసం ఉద్యమించారని గుర్తు చేశారు. ఖైరతాబాద్ సర్కిల్లో దాదాపు 4 కోట్ల తో మహాత్మాజ్యోతిబాలే, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. ఏప్రిల్ 11వ తేదీన సాయంత్రం ముఖ్యమంత్రి చేత విగ్రహాన్ని ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. విగ్రహాలు చూడగానే వారి జీవిత చరిత్ర ప్రజల్లో వారు అందించిన సేవలు, సంస్కరణలు ఆలోచింపజేసేల విగ్రహాలు పెట్టుకుంటామని మహిళలు చదువుకోవాలని సావిత్రి బాయి పూలే కృషి ఎంతో గొప్పదని తెలిపారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిబా పూలే ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ జిల్లా వాళ్ళు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 11వ తేదీ ఉదయం మీ గ్రామాల్లో జ్యోతి బాపూలే కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని సాయంత్రం సభ కార్యక్రమాన్ని విచ్చేసి విజయవంతం చేయాలని సూచించారు. జ్యోతి బాపులే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు ఒక పక్కన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, మరో పక్కన మహనీయుడు బి ఆర్ అంబేద్కర్, ఇటువైపు ఆర్థిక సంస్కరణల నిపుణులు పీవీ నరసింహారావు విగ్రహాలు ఉన్నాయి. మహనీయులు ఉన్న ఈ ప్రాంతం నేటితరానికి వారి జీవిత చరిత్ర తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఈ మార్గానికి పూలే మార్గ్ గా పెట్టాలని స్థానిక శాసన సభ్యులు దానం నాగేందర్ సూచించడం జరిగిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**మంత్రి కొండా సురేఖా..** జ్యోతిరావు పూలే సామాజిక సంస్కర్త, విద్యా ప్రాధాన్యతను ముందుకు తెచ్చి నడిపించారని అన్నారు. అలాగే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం ఎంతో పోరాడారని అన్నారు. మహిళల విద్య ప్రోత్సాహన, బాల్య వివాహాల నిరోధంలో జ్యోతిబా పూలే, సావిత్రిబాయ్ పూలే కీలక పాత్ర పోషించారని తెలిపారు.'గులాం గిరి' వంటి రచనల ద్వారా సామాజిక దోపిడీపై పోరాటంతో పాటు బలహీన వర్గాల చైతన్యం పరచటంలో తమ విశ్వసనీయత చాటుకున్నారని అన్నారు. అటువంటి మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. బీసీలకు హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయి కేంద్రంలో, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని అన్నారు. బీసీలలో ఐక్యత అవసరం, ఐక్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. యువత, మధ్య వయస్సు వారందరూ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. సీఎం మద్దతుతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు. పూలే దంపతుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పేర్కొన్నారు. తదుపరి శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు బీసీ సంఘాలు పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, శాసనసభ్యులు దానం నాగేందర్, కవ్వంపల్లి సత్యనారాయణ, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కార్పొరేషన్ చైర్మన్ లు, నూతి శ్రీకాంత్ గౌడ్, మెట్టు సాయి కుమార్, జెరిపాటి జైపాల్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, దాసు, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి, కలెక్టర్ హరి చందన దాసరి, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలల సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ :

### మేనేజర్ ఎల్.సుగుణ బాయి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మార్చ్ 31 మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు. జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి. లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి. ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి.

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి :

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్ మార్చ్ 31 రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని ఆయన విమర్శించారు. మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని అన్నారు. జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మార్చ్ 31 – ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి అని, ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ, ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.



## భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు

**దరఖాస్తు ప్రక్రియ కు చివరి తేదీ: 01.04.2026**

**ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి**

హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31

భారత సైన్యంలో వివిధ కేటగిరీల్లో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అగ్నివీర్ కేటగిరీల్లో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న వెబ్‌సైట్‌లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఆ జిల్లాలు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికార్‌బాద్, వనపర్తి, వరంగల్ మరియు యాదాద్రి భువనగిరి.

**నియామకం క్రింది కేటగిరీలలో జరుగుతుంది..** అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐటిఐ, డిప్లొమా, ఎన్.సి.సి అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఝఝఝ.యశీఱఅఱఅఎఖుఖుతీఎఎ.అఱఏ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా 01 జూన్ 2026 నుండి 15 జూన్ 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**అభ్యర్థులు తాజా సమాచారం కోసం..** వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలి, తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు.

**నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్..** నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు.

## అర్షియా అమిర్ ఎల్పీజీ పంపిణీలో అక్రమాలలో పాల్గొన్నట్లు నిర్ధారణ

హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31-

మెట్రో నాన్-డొమెస్టిక్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీకి చెందిన ప్రతినిధి అర్షియా అమిర్ ఎల్పీజీ పంపిణీకి సంబంధించిన అక్రమాలలో పాల్గొన్నట్లు నిర్ధారణ అయింది. అనధికారిక ప్రదేశాల్లో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, రీఫిల్లులను అధిక ధరలకు విక్రయించడం జరిగినట్లు స్పష్టంగా రుజువైంది. ఈ చర్యలు ప్రస్తుత నిబంధనలు అలాగే చట్టాలకు విరుద్ధమైనవి. ఈ నేపథ్యంలో పెట్రోలియం ఉత్పత్తుల చట్టం, 1980 ప్రకారం ఆమె లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయబడింది. అలాగే తదుపరి చర్యల కోసం విచారణ కొనసాగుతోంది. ఇలాంటి అక్రమాలు అత్యంత ఖండనీయమైనవి, ఎందుకంటే ఎల్పీజీ ఒక ముఖ్యమైన అవసర సరుకు కాగా, దీనిలో అక్రమాలు ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగిస్తాయి. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని విచారణ పూర్తైన అనంతరం లైసెన్స్ రద్దు సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అన్ని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు అలాగే వారి ప్రతినిధులు నిబంధనలు ఖచ్చితంగా పాటించి పారదర్శకతతో వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాము. ఏవైనా ఉల్లంఘనలు గమనించిన పక్షంలో కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని ముఖ్య రేషన్ అధికారి రాజిరెడ్డి తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1
EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com